ఆంధ్రపత్రిక.

3163 91

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 WEDNESDAY 14th August 1946 No. 115 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయుటకు కాంగ్రెస్ సంసిద్ధత

వేవెల్ ఆహ్వానానికి నెహ్రూ అంగీకారం

వివరాలుచర్చింపత్వరలోవైస్రాయి,రాష్ట్రపతిసమావేశం

ముస్లింలీగ్ వైఖరిగురించి వివిధవర్గాల ఊహాగానం

వర్ధా, ఆగస్టు 12: తాత్కాలికప్రభుత్వమును ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ రాజప్రతినిధి కాంగ్రెస్అధ్యక్షునికి ఆహ్వానాన్ని పంపినట్లున్నూ, ఆ ఆహ్వానాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు అంగీకరించినట్లున్నూ కాంగ్రెస్ కార్యదర్శి ఇవాళ ప్రకటించాడు.

ఈ సందర్భంలోనే రాజప్రతినిధి భవనం (న్యూఢిల్లీ) నుండి విడుదలైన ప్రకటన . ఈ క్రింది విధంగా ఉంది :

"బ్రిటిష్ప్రభుత్వం పూర్తి ఆమోదముతో తాత్కాలికప్రభుత్వ తక్షణ నిర్మాణానికి ప్రతిపాదనలు చేయవలసిందిగా రాజప్రతినిధి కాంగ్రెస్ అధ్యక్షుడ్ని కోరారు. కాంగ్రెస్ అధ్యక్షులు అందుకు సమ్మతించారు. తన ప్రతిపాదనలను రాజప్రతినిధితో చర్చించడానికి పండిట్ జవహరలాల్ నెహ్రూ న్యూఢిల్లీ రానున్నాడు."

రాజప్రతినిధి ఆహ్వానం కాంగ్రెస్అధ్యక్షునికి సోమవారం మధ్యాహ్నం అందిందని అసోసియేటెడ్ ప్రెస్ వర్ధావిలేఖరి తెలియజేస్తున్నాడు.

సోమవారము కార్యవర్గ సమావేశంనుండి అధ్యక్షుడు బయటకు వస్తుండగా చూసిన అమెరికను అసోసియేటెడ్ ప్రెసు విలేఖరి ఆయన చాలా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉన్నాడని వ్రాస్తున్నాడు. ఆయన పత్రికా విలేఖరులను చూచి, వారున్నదారిని వదలి వేరేమార్గాన తన బసకు వెళ్లిపోయాడు.

సమావేశంనుండి బయటకువస్తూ మధ్యపరగణాల ప్రధానమంత్రి రవిశంకర్ శుక్లాగారు పత్రికావిలేఖరుల చూచి "జయ్‌హింద్" అని "మీ రందరూకూడా త్వరలోనే అలా అనాల్సిఉంటుంది" అని హెచ్చరించారు, మందహాసం చేస్తూ.

తాత్కాలిక ప్రభుత్వం, రాజ్యాంగ పరిషత్తుకూడా వచ్చేనెల 15 నుంచీ వ్యవహరించవచ్చునని ఢిల్లీ విషయజ్ఞులు అభిప్రాయపడుతూ ఉన్నట్లు అసోసియేటెడ్‌ప్రెసు న్యూఢిల్లీ విలేఖరి తెలుపుతున్నాడు. మొదటి ఏర్పాటు ప్రకారం రాజ్యాంగపరిషత్తు సెప్టెంబరు 2 వ తేదిన సమావేశం కావలసి ఉండెను. ఆ ప్రకారం పరిషత్తు కార్యవర్గంవారు చురుగ్గా పనిచేస్తున్నారు, 2 వ తేదికి పని పూర్తి చేయాలని, కాని మొదటి సమావేశం తేదీ వాయిదా పడవచ్చునని తెలుస్తున్నది.

"కాంగ్రెస్ తీర్మానంవల్ల ముస్లింలీగ్ వైఖరి మారదు"

వర్ధా తీర్మానంపై జిన్నాగారి ప్రకటన

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఆగస్టు 12: 'ఆమాత్యత్రయ ప్రణాళికకు అంగీకారము ఉపసంహరించుకొన లీగు వారు గావించిన నిర్ణయమును మార్చగలదేమియు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఆగస్టు 10-తేదీ తీర్మానములో లేదు. స్థితిగతులు యథాపూర్వముగా నున్నవి. మన మిదివరకిచ్చుటనుంటిమో యిప్పుడుగూడ అచ్చటనే యున్నాము'అని ముస్లిమ్‌లీగు అధ్యక్షుడు జిన్నాగారు రొక ప్రకటనలో చెప్పుచున్నారు.

"మొదటినుండి కాంగ్రెస్‌వారు రవలంబించిన వైఖరిని ఆగస్టు 10-తేదీ తీర్మానము పునరుద్ఘాటించుచున్నది. ఈవైఖరినే వారు వేరు భాషలో పొందుపరుచుచున్నారు" అని ముస్లిమ్‌లీగు నియంత ప్రకటించెను.

తీర్మానమునందలి అంశములను జిన్నాగారు ఒక్కొక్కటిగా తీర్కొని, ప్రతి దానిని విమర్శించి యిట్లనెను: తీర్మానము నందలి తక్కిన భాగమును గూర్చి నేను ప్రస్తావింప నవసరములేదు. శబ్దాడంబరము తప్ప దానిలో మరేమియులేదు. భారత స్వాతంత్ర్య పోరాటములో ముస్లిమ్‌లీగు చేరవలెనను విజ్ఞప్తి దానిలోకలదు. కాని భారత స్వాతంత్ర్యము విషయమై యిప్పుడు సంశయ మేమియులేదు. ఎందువల్ల ననగా భారతదేశమునకు స్వాతంత్ర్య మొసంగదమని మే 16 తేదీ ప్రకటనద్వారా బ్రిటిష్‌వారు స్పష్టము చేసియే యున్నారు. సర్దార్ పటేల్‌గారు గూడ యిటీవల బొంబాయిలో గావించి యుండిన ఉపన్యాసములో బ్రిటిషువారితో పోరాడు టిప్పుడు దేశపరముకాదని అవసరమైనది ఆంతరంగిక విప్లవమని చెప్పియుండెను.

3 వ పేజీ చూడుడు.

"నాకేమీ తెలియదు"

బొంబాయి, ఆగస్టు 13: కాంగ్రెస్ అధ్యక్షుడికీ. రాజప్రతినిధికీ మధ్యజేరుగుతూవుందో లనకేమీ తెలియదని జిన్నాగారు నిన్నటి న్యూఢిల్లీ ప్రకటనగురించి అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ చెప్పాడు.

కాంగ్రెస్ కార్యవర్గం వర్ధా తీర్మానంపై తన అభిప్రాయాన్ని దివరకే చెల్లడించామని చెప్పా డాయన. ఎలాంటి పరిస్థితినైనా సరే ఎదుర్కొనటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

జిన్నాకు నెహ్రూ లేఖ

తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుచేయడం గురించి పండిట్ నెహ్రూ లీగ్ అధ్యక్షులు జిన్నాగారికి త్వరలోనే ఒకజాబు వ్రాస్తారనీ, ఆ పైన నెహ్రూ బొంబయిలో ఉండగా జిన్నా-నెహ్రూ సమావేశం జరిగినా జరుగవచ్చునని, యునైటెడ్ ప్రెస్ వర్ధా విలేఖరి తెలుపుతూ ఉన్నాడు. ఈ ప్రకారం జిన్నా, జవహరలాల్ సమావేశం జరక్కపోయినా నెహ్రూ వైస్రాయిని చూచే నిమిత్తం బొంబయినుంచి ఢిల్లీ వెళ్తాడని తెలుస్తున్నది.

వర్ధానుండి ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి ఈ క్రింది విశేషాలను తెలుపుతూ ఉన్నాడు.

సోమవారంరాత్రి చాలాప్రొద్దుపోయేవరకూ బజాజ్ వాడీలో చాలాహడావిడిగా ఉంది. పండిట్ నెహ్రూకు వైస్రా

2 వ పేజీ చూడుడు

స్వదేశసంస్థానాల సంస్కరణలు

హైదరాబాద్ గురించి నెహ్రూ నిశితవిమర్శ

వార్ధా, ఆగస్టు 12: "భారత దేశము నందలి సంస్థానము లన్నిటిలో పెద్దదగు హైదరాబాదులో సంస్కరణలని పిలువబడు ఒక కొత్త ప్రణాళిక ప్రవేశపెట్టబడినది. ఈ ప్రణాళిక విపరీతమైనదిగాను, హాస్యాస్పదమైనదిగాను వున్నది. హైదరాబాదు యిదివరకే చాలా వెనుకబడియున్నది. మధ్యయుగముల నాటివ్యవస్థ హైదరాబాదులో యేర్పడియున్నది. ముందుగూడ యిట్టివ్యవస్థనే సాగించు ఉద్దేశ్యముతో ఈ సంస్కరణలను ప్రవేశపెట్టరని స్పష్టమగుచున్నది. భారతదేశ సంస్థానములలో హైదరాబాదువంటి అభివృద్ధి నిరోధకమగు సంస్థానము, మధ్యయుగముల వ్యవస్థను అంటిపెట్టుకొని యున్న సంస్థానము మరెద్దియులేదు. ఈ సంస్కరణలను హైదరాబాదు ప్రజాసంస్థవారు యిదివరకే నిరాకరించియున్నారు. ఈ సంస్కరణవల్ల అల్లకల్లోలముతప్ప మరెట్టి ప్రయోజనము కలుగకపోవుటచే వానిని యెంత శీఘ్రముగా ఉపసంహరించుకొన్న అంతమంచిది' అని అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వాల్టన్ మేసన్‌తో ప్రత్యేకంగా సంభాషించుచు కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడగు పండిత జవహర్లాల్ నెహ్రూగారు ప్రకటించిరి. హైదరాబాదులోను, యితర సంస్థానములలోను బాధ్యతాయుతప్రభుత్వ స్థాపనమునకు, ప్రజాప్రభుత్వ స్థాపనమునకును చర్య గైకొనుట సరియైన మార్గమని పండితుడు చెప్పెను.

భారత యూనియనులో సంస్థానముల స్థానము విషయమై చర్చించుచు నెహ్రూ పండితుడిట్లనెను: "సంస్థానములు సాధ్యమైనంత యెక్కువ స్వపరిపాలనముతో భారతదేశములో అంతర్భాగముగా నుండవలెనటయే కాంగ్రెస్‌వారి కార్యవిధానమై యు

(3 వేజీ చూడుడు)

ఆచరణలో అధినివేశ ప్రతిపత్తి

కాంగ్రెస్ అధ్యక్షునికి రాజప్రతినిధి హామీ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 12: నాలుగు రోజుల క్రితం నేను సూచించినట్లే జరిగింది. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవలసిందిగా వైస్రాయి కాంగ్రెస్ అధ్యక్షుడ్ని కోరాడు. కాంగ్రెస్ వైస్రాయి ఆహ్వానాన్ని అంగీకరించింది. కొత్త కార్యవర్గం సెప్టెంబరు 15 సరికి యేర్పడవచ్చును.

భారత సర్వసేనాని ఇకమీదట కార్యవర్గ సభ్యుడుగా ఉండడు. డిఫెన్స్ (రక్షణ) విదేశాంగ వ్యవహారాలుకూడా భారతీయ సభ్యులపరం అవుతవి.

కొత్తప్రభుత్వం ఏర్పడిం తరువాత, ప్రభుత్వ కార్యదర్శులు వెనుకటివలె వారాని కొక దఫా వైస్రాయిని కలుసుకోవడం అనేది ఉండదని వేవెల్ విస్పష్టం చేస్తూ ఉత్తరువులు చేశాడు.

ఇండియా కార్యదర్శి ఉద్యోగాలకు కొత్తవారిని తీసుకోవడాన్నికూడా మానివేసినట్లు తెలుస్తున్నది. తన వీటో అధికారం, అన్యాయంగా, అనవసరంగా వినియోగింప బడదని కూడా వైస్రాయి నెహ్రూకు వ్రాసిన లేఖలో తెలియజేసినట్లు ఇక్కడ భావిస్తున్నారు.

ఇండియా ప్రభుత్వ చట్టం సవరణ అవసరం లేకనే ఆచరణలో భారత దేశానికి అధినివేశ ప్రతిపత్తి ఏర్పడుతుంది.

ఇతరపార్టీలను కూడ గట్టుకు రాడానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో ఇంకా తెలదు. కాని ఇక ఏర్పడేది. కాంగ్రెస్ ప్రభుత్వమే గనుక, కాంగ్రెస్‌వారు వెనుకటివలె కాంగ్రెస్ లేక జాతీయ ముస్లిం విషయంలో పట్టుబట్టక, అయిదుస్థానాలూ లీగ్‌కే ఇవ్వవచ్చునని కొందరు ఆశిస్తున్నారు.

పాలస్తీనాకు యూదులవలస

అక్రమపద్ధతిని అరికట్టుటకు బ్రిటిష్ ప్రభుత్వ విపులసన్నాహం

లండన్, ఆగస్టు 13: పాలస్తీనాకు అక్రమంగా వలసవచ్చే యూదులను దేశంలో అడుగుపెట్ట నివ్వవద్దని బ్రిటిష్‌ప్రభుత్వం పాలస్తీనా అధికారులకు ఉత్తరువు చేసినట్లు అధికారరీత్యా ప్రకటింపబడింది.

అక్రమంగా వలసవచ్చేవారిని సైప్రెస్ దీవికైనా, మరెక్కడికైనాగానీ పంపి. వారి భవిష్యత్తు విషయమై ఒక నిర్ణయం జరిగేవరకూ అక్కడఉంచడ మవుతుందని ఆప్రకటనలో ఉంది.

ఇప్పట్లో ఈ అక్రమవలసపాగుతూంటేఉంటే, పాలస్తీనా సమస్యాపరిష్కారం దుర్ఘటమైపోయే భయం ఉన్నది కనుక ఈ ఉత్తరువుచేసినట్లు ఆ ప్రకటనలో వివరించాడు.

బ్రిటిష్‌ప్రభుత్వం తాను ఈ నిర్ణయానికి వచ్చినట్లు అమెరికాప్రభుత్వానికి తెలియచేసిందని 'న్యూయార్క్‌టైమ్స్' వాషింగటను విలేఖరి గురువారంనాడే వార్తపంపాడు.

పాలస్తీనాకు యూదులు అక్రమవలస సాగకుండా చేయడంలో తోడ్పడనలసిందని బ్రిటిష్‌ప్రభుత్వం గ్రీకుప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఇంతకుముందు బ్రిటన్, ఈ విషయంలో తనకు తోడ్పడవలసిందిగా సోవియట్ యూనియన్, పోలాండు, చెకస్లావాకియా, రుమేనియా, ఫ్రాన్సు, ఇటలీ, బెల్జియం, హాలెండు, మెక్సికో, పెనామాలను కోరివుంది. సోవియట్ యూనియన్ నుంచి మాత్రం ఇంకా సమాధానం రాలేదు. మిగతావాటిల్లో చాలా దేశాలు తమకు చేతనయిన సహాయంఅంతా చేస్తామన్నాయి.

అమెరికా ప్రభుత్వ కొత్తప్రతిపాదన

పాలస్తీనా విషయమై అమెరికాప్రభుత్వం సూచించే ఒకకొత్తరాజీ ప్రతిపాదన అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ పరిశీలనకు పెట్టబడినట్లు అనధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ ప్రతిపాదనకూడా, పాలస్తీనాను విభజించాలని ఆమోదిస్తూ, ఈ దిగువమరతులు ఉండాలని కోరుతున్నది. (1) యూదుల అధీనంలో ఉండేప్రాంతం 18 వందల చదరపుమైళ్లు ఉండాలి. (అసలు ప్రతిపాదనలో దానికంటే 300 చ. మైళ్ళు ఎక్కువ.) (2) అరబ్బురాజ్యాల ఆర్థిక, సాంఘిక, విద్యావిషయక ప్రమాణాలను పెంపొందించేదుకు అమెరికా 30 కోట్ల ఫ్రాంకులు విరాళమిస్తుంది. ఇందులో 5 కోట్లు పాలస్తీనా అరబ్బులకు ప్రత్యేకిస్తుంది. (3) తమ అధీనంలో ఉండే ప్రాంతంలోకి జరిగే వలస విషయమై యూదులకు ఎక్కువ అధికారం ఉండాలి.

ఈ ప్రతిపాదనను బ్రిటిషు ప్రభుత్వానికి చూపించినట్లూ, వారు దీనికి సుముఖులుగా లేనట్లూ కూడా తెలుస్తున్నది.

పాలస్తీనా భవిష్యత్తు విషయమై లండన్లో జరుగనున్న సమావేశానికి రావలసిందన్న బ్రిటన్ ఆహ్వానాన్ని అరబ్బు లీగులో సభ్యత్వం గల 7 దేశాలూ అంగీకరిస్తాయని లీగు ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్ అజ్జాంపాషా అలెగ్జాండ్రియాలో సోమవారంరాత్రి వెల్లడించాడు.

అరబ్బు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానంతరం ఆయన ఈ అభిప్రాయం వెల్లడించాడు.

భారతదేశానికి బియ్యంసప్లయి

ఇండోనీసియాతో సమాధానం కుదిరినట్లుప్రకటన

బటేవియా, ఆగస్టు 11: ఇండోనీసియావారు భారతదేశానికి బియ్యము ఇచ్చే ఏర్పాటును నెదర్‌లాండ్సు ఈస్ట్ ఇండీస్ ప్రభుత్వమువారు అంగీకరించినారు. అయితే ఇండోనీసియా రిపబ్లిక్ ప్రధాన మంత్రి షరీరుకున్నూ భారతదేశ ప్రతినిధి కె. ఎల్. పంజాబీగారికిన్నీ ఈ విషయములో జరిగిన ఏర్పాట్లవల్ల ఇండోనీసియా రిపబ్లిక్‌ను అంగీకరించడము కాదు అనిన్నీ నమ్మకముగా తెలుస్తూ ఉంది. ఇప్పుడు బ్రిటీషువారి మొదటి ఓడకు 10000 టన్నులు వడ్లు ఎగుమతి అయినవి. ఇండోనీసియాకు ఇంకా 3 ఓడలు బ్రిటీషువారివి వెళ్లినవి. 27 లక్షల రూ॥లకు 7 లక్షలటన్నుల వరిధాన్యము ఇచ్చేట్లు ఏర్పాట్లు చేసుకొన్నారు. ఇందుకుగాను భారతదేశ ప్రభుత్వమువారు, వస్త్రములనూ వ్యవసాయపు పనిముట్లనూ, మోటారు టయిర్లనూ, ట్యూబులనూ యింకా యితర కక్కూమరు వస్తువులను ఇండోనీసియాకు సరఫరా చేయవలెను.

ఇప్పుడు సరుకు వేసుకొన్న ఓడ ఇండోనీసియానుంచి బయలుదేరింది అనిన్నీ త్రోద్ధి రోజులలో భారతదేశము చేరుతుంది అనిన్నీ తెలుస్తూ ఉంది.

బ్రిటిష్ ప్రభుత్వముపూనిక

లండన్, ఆగస్టు 11: భారతదేశములో ఆహారవిషయక విషమావస్థను తప్పించడానికిన్నీ స్థితిగతులు మారేవరకున్నూ అవసరమయిన సహాయము చేయడానికిన్నీ రాయల్‌కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా భారతీయవర్తకుడు జె. కే. రామ్ అనే ఆయన భారతదేశసహాయ మంత్రి ఆర్థర్ హెండర్సన్‌గారితో చెప్పినాడు. జె. కే. రామ్‌గారు బ్రిటీషులేబరు పార్టీ సభ్యుడు. 25 సంవత్సరాలుగా బ్రిటిషు లేబరుపార్టీతోనూ పాటుపడినాడు. ఇప్పటికిన్నీ లేబరుపార్టిని బలపరుస్తున్నాడు. అయితే భారతదేశ ఆహారవిషయములో బ్రిటిషు ప్రభుత్వమువారు శ్రద్ధవహించనందుకు ఆయనకు బ్రిటిషువారి మీద భ్రమ తగ్గిపోయింది. బ్రిటీషుమంత్రులతోనూ లేబరుపార్టి అధికారులతోనూ ముచ్చటించడమే కాకుండా బ్రిటిషు కార్మికులకు భారతదేశ ఆహారస్థితినిగురించి తెలియచేయ పూనుకొన్నాడు. రాయల్ కమీషన్ నియమించవలసిందిగా బ్రిటిషు మంత్రివర్గం వారికిన్నీ పార్లమెంటు లేబరు సభ్యులకున్నూ చెప్పినాడు. ఇప్పటికే ఈ విషయములో ప్రభుత్వమువారు శ్రద్ధవహించినారనీ, భారతదేశ ఆహార విషమావస్థను పోగొట్టడానికి గట్టిగా పనిచేస్తారనీ సహాయమంత్రి ఆర్థర్ హెండర్సన్‌గారు రామ్‌గారితో చెప్పినారు.

ఈసాలున అమెరికా పంట సమృద్ధి

ఇంతపంట ఇదివరకు ఎరగరు

న్యూయార్క్, ఆగస్టు 12: అమెరికాలో కిందటి సంవత్సరముకన్నా యీ సంవత్సరము మరీ ఎక్కువగా పండేటట్లు ఉంది. ఇంతపంట అమెరికావారు యిదివరకు ఎన్నడూ ఎరగరు. దేశము అంతటా పంట ఆబాదుగాఉంది. విక్రయానికి అనుకూలముఅయ్యే జరిబుపయిర్లు కిందటి సంవత్సరముకన్నా యీ సంవత్సరము పద్నాలుగు డోకరాలు ఎక్కువ అయ్యేట్లుగా ఉన్నవి. భారీ వ్యాపారానికి అనుకూలము అయ్యే కూరగాయలున్నూ బాగా పండుతున్నవి. పండ్లు మొదలయినవిన్నీ కోడిగుడ్లు మొదలయినవిన్నీ అమెరికాలో బాగా సమృద్ధిగా అవుతూఉన్నవి.

పారిస్ సమావేశం

వాయిదాపడే సూచన

పారిస్, ఆగస్టు 12: ఇటలీతో చేసుకోవలసిన ఒడంబడిక ముసాయిదాపై వాటివాటి అభిప్రాయాలను వెల్లడించు కొనేందుకు ఆల్బేనియా, ఈజిప్టు, మెక్సికో, క్యూబాలను పారిస్ సమావేశ సభలకూ, తత్సంబంధిత సంఘాలసభలకూ ఆహ్వానించడానికి పారిస్ సమావేశంవారు నిశ్చయించారు.

ఈ విషయం జరిగిన పారిస్ సమావేశ సభలో, 15 మంది అనుకూల్యంతో, 3 ప్రతికూల్యంతో ఈ నిర్ణయం జరిగింది. మరి 3 రు ప్రతినిధులు ఓటింగులో పాల్గొనలేదు. ప్రతికూలంగా ఓటుచేసినది రష్యా, పోలాండు, వైట్ రష్యాల ప్రతినిధులు. ఓటింగులో పాల్గొనినది యుక్రేన్, చెకస్లావాకియా, యుగోస్లావియాల ప్రతినిధులు.

బ్రిటిషు ప్రతినిధి ఆల్బర్ట్ అలెగ్జాండర్ మొదట ఆస్ట్రియానుకూడా ఆహ్వానించాలని ప్రతిపాదించాడు కాని యుక్రేన్ ప్రతినిధి దీనిముఖ్యం చూపినమీదట ఆ ప్రతిపాదనను విరమించుకొన్నాడు.

సమావేశం వారిముందు తన అభిప్రాయాన్ని వెలిపుచ్చుకొనే అవకాశం ఆల్బేనియాకివ్వాలని యుగోస్లావియా ప్రతినిధి జేసిన ప్రతిపాదన ప్రాతిపదికగా ఈఓటు తీసుకోవడం జరిగింది. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాల ప్రతినిధులు ఆల్బేనియాకు ఆ అవకాశం ఇవ్వాలని అంగీకరించి, ఈజిప్టు, మెక్సికో, క్యూబాలనుకూడా ఆహ్వానించాలని సూచించారు.

ఏదేశాన్నీ పూర్తి సభ్యత్వంతో సమావేశంలో చేర్చుకోరాదనీ, వారి అభిప్రాయాలను వినడమూ, వారి వారికి సంబంధించిన సంఘాల సభలకు హాజరు కానివ్వడమూ ఇదే ఇప్పటిప్రశ్న అనీ ఆస్ట్రేలియా ప్రతినిధి అన్నాడు. తుది నిర్ణయంలో ఈభావం ప్రతిఫలించింది.

తర్వాతి సమావేశ కార్య నిర్వాహక పదవులలో అగ్రరాజ్య చతుష్టయంతో పాటు ఆస్ట్రేలియా, బ్రెజిల్, చైనా, యుగోస్లావియాలకుకూడా ప్రాతినిధ్యం ఉండాలన్న బ్రిటిష్ ప్రతినిధి ప్రతిపాదనను సమావేశంవారు ఆమోదించారు. ఫ్రెంచి ప్రతినిధి క్లాడ్ డిపార్కును సమావేశ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

పారిస్ సమావేశం వ్యవహారాలు సెప్టెంబర్ 15 లోగా పూర్తి కాకపోతే ఆనెల 23 న న్యూయార్కులో మిత్రరాజ్యాల వ్యవస్థ సర్వసభ్య సమావేశం ప్రారంభం కానున్నది కనక, ఈసమావేశాన్ని వాయిదా వేయడం జరుగవచ్చునని అధికారవర్గాలలో మొదటిసారి ఇవ్వాళ వినవచ్చిందని రాయిటర్ విలేఖరి వ్రాశాడు.

కొత్తదేశాల సభ్యత్వం

న్యూయార్కు, ఆగస్టు 13: మిత్రరాజ్యాల వ్యవస్థ సభ్యత్వసంఘం సోమవారంరాత్రి సమావేశమైనప్పుడు సోవియట్ యూనియన్ ప్రతినిధి ఐర్, ట్రాన్స్‌జోర్డాన్లకు వ్యవస్థలో సభ్యత్వం ఇవ్వడానికి ప్రాతికూల్యం వెల్లడించాడు.

ఆస్ట్రేలియాకు సభ్యత్వం ఇవ్వడానికి సంఘంవారు అంగీకరించారు. సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకొన్న 9 దేశాల విషయమూ విచారించిన తర్వాత ఓట్లు తీసుకొనబడతాయి.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము : 1923

హెడ్డాఫీసు : మచిలీపట్టణము.

ప్రకటన

షేరు 1-కి రు. 25/-ల ప్రీమియము మీద ప్రస్తుతము రు. 50/-ల చెల్లుబడితో, షేరు నామినల్ వాల్యూ రు. 100/-లు గల క్రొత్తషేర్లు 25,000 లు జారీచేయుటకు నిశ్చయింపబడినది.

ఈ షేర్లు ది 17-8-1946 న బ్యాంకుయొక్క షేరు రిజిష్టరులో అనుపడు పేర్ల షేరుహోల్డరులకు 1 : 1 దామాయిషాను ఆధారచేయడమైనది. ఈ ఇస్యూకు సంబంధించిన వివరముల నన్నిటిని తెలుపు సర్క్యులరు ఉత్తరమొకటి షేరుహోల్డరుల కొక్కొక్కరికీ పంపబడుచున్నది. దీనికి వారినుండి ది 30-9-1946 నాటికి గాని, ఆ లోపున గాని సమాధానము రానియెడల ఈ ఆఫరువారు నిరాకరించినట్లు పరిగణింపబడును.

ది 19-8-46 నుండి ది 31-8-46 వరకు ఈ రెండు తేదీలు సహా, బ్యాంకుయొక్క షేరు ట్రాన్సఫరు పుస్తకములు మూసియుండునవియు, ఈ దినములలో షేరు ట్రాన్సఫరు లేవియు రిజిష్టరు చేయబడవనియు కూడ ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

బోర్డువారి అనుమతిని
కె. వారణాసి,
యం. ఎం., బి. కాం., ఎల్ఎల్. బి., సి. ఎ. ఐ. ఐ., బి.,
జనరల్ మానేజరు.

మచిలీపట్నము,
9—8—1946.

డాక్టరు డబ్లియు. సి. రాయిగారి
రాయపిత్త
జేశేయ వనస్పతి ఔషధము.
ఉన్మాదము, మూర్ఛ, నిద్రలేమి, అపస్మారము, నరముల దౌర్బల్యము మున్నగువాటికి.
మోతాదు – వైద్యుని సలహా ననుసరించిగాని రోజుకు 2 మార్లు రెండు మొదలు నాలుగుమాత్రలు.
అందరు కెమిస్టులవద్ద గాని దినువు మాన్యు ఫార్మర్లవద్ద గాని దొరకును-
S. C. ROY & CO.
167/3, Cornwallis Street, Calcutta.

కావలెను

మానిస్పాపెట్టెలు అమ్ముటకు ఇంకను కొద్దిమంది ప్రతినిధులు నియమింపబడుదురు. వివరములకు వెంటనే వ్రాయుడు.
Standard Match Industries Ltd. Mysore.

టెండర్లు

1946 సెప్టెంబరు 3 వ తేది మంగళవారము పగలు 12 గంటలవరకు
బెంగుళూరు కంటోన్మెంటు
బెంగుళూరు యిన్టు
కృష్ణరాజపురము
వైట్‌ఫీల్డులలో
భవనములనునిర్మించుటకు,మద్రాసు
ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
చీఫ్ ఇంజనీరుగారిచే సీలుచేసిన
టెండర్లు తీసికొనబడును.
సెట్టు 1 కి 10-0-0 వంతున చెల్లించి దరఖాస్తుచేసినచో, టెండరు ఫారములు, యితర డాక్యుమెంట్లు యివ్వబడును.
టెండరు 1 కి రూ 500/- చొ, ముందు ధరావతుపైకమును చెల్లించవలెను.
పనివిలువ షుమారు యాభైవేల రూపాయలుండును.

వేలము అమ్మకము

ఇందుమూలముగా తెలియవరచున
దేమనగా, 1946 ఆగస్టు 16-వ తేదీ వుదయము 10 గంటలకు విశాఖపట్టణములోని సాల్వేజి ట్రాన్సిట్ డిపోవద్ద, డి. ఆర్. సి. (డి), మద్రాసువారి ఇన్‌స్పెక్షనల అనుసరించి, గవర్నమెంటు వేలంచారు లైన చారీ అండ్ కో వారిచే ఏరోప్లాన్లు, నావలు, మట్టు మున్నగు వానినుండి గన్ మౌంటింగ్సు, యినపకీలు (iron brackets) గన్ మౌంటింగుల నుండి పోతయినుము, డెప్తుచార్జి త్రోయర్సు, వైర్‌రోప్, డ్రమ్ములు, పీపాలు, టెంటేజి, సెకండరీ బాటరీలు మున్నగు యుపయోగకరములైన సాల్వేజి వేస్టు స్టోర్సు వేలము వేయబడును.

వేలంఅమ్మకము

గట్టి కొయ్యపలకలు, దుంగలు, తరుగు కలప (Hard Wood Planks, Logs and Waste Timber) పెద్ద మొత్తము మద్రాసు డి. ఆర్. కం. (డి) వారి ఇన్‌స్పెక్షనులక్రింద కాకినాడలో కళియ వార్‌షిప్ బిల్డింగ్ అండ్ డ్రేడింగ్ కంపెనీ లిమిటెడ్‌వద్ద చారి అండ్ కో., గవర్నమెంటు ఆజ్ఞనుసరించే ది 15-8-1946 న వేలము వేయబడును.

వేలము అమ్మకము

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా 1946 ఆగస్టు 17 వ తేదీ యుదయము 10 గంటలకు విశాఖపట్నములోవద్ద, Dy. ఆర్. సి. (డి) మద్రాసువారి ఇన్‌స్పెక్షన్సు అనుసరించి, గవర్నమెంటు వేలముదారులైన చారీ అండ్ కో వారిచే, మిగిలిపోయిన, చేగంటలు, నీళ్ల సీసాలు, వుక్కు శిరస్త్రాణములు, 20 అడుగుల హోసులుగల స్థిరపు పంపుకోంపు, ఫస్టు యిడ్ బాక్సులు, జెబ్బింగుబాంబ్లు, ఆంటిగ్యాస్ గ్లోవులు, తోలు బెల్టులు, టెప్పేటబర్లు, ఓవర్ కోట్లు, వగైరాయున్ను మింకా బాడ్జెసు, రాండ్ కాగ్గా లైటరు, వేలము వేయబడును.

DiDiT

పురుగులు, క్రిములు కాళ్ళకడుగా తొలగించును, మిత్రమండలి సేనలచే నుపయోగింపబడినది.
ఇప్పుడు మద్రాసులో యీక్రింది వారివద్ద దొరకును:
సౌత్ యిండియా ఏజన్సీస్.
మెసర్సు బిల్‌ఫ్రెడ్ పేరీ లిమిటెడ్.,
మెసర్సు సి. మహమ్మద్ సాలియా సాహెబ్ అండు సన్సు, వైట్ పాపు, Mr ఎం. పరీక్, మెసర్సు మిమిర్రాస్
మరియు రాలి బ్రదర్సు లిమిటెడ్., సచ్ యేజన్సీ లలోను ఇతరప్రదేశములలో పెద్ద స్టోరులు.
కెమిస్టులువద్దను దొరకును.
సోల్ యింపోర్టర్లు:
రాలి బ్రదర్సు లిమిటెడ్.

గంటల పంచాంగం

వ్యయ సం॥ శ్రావణ బ॥ ద్వితీయ
1946 సం॥ ఆగస్టు 14 బుధవారం
బు॥ ద్వ రా 3-15 శే రా 10-58 వర్జ్యం ఉ 6-0 ల 7-37 కు.
బు॥ తృతీయ ఆగస్టు 15 గురువారం
సం॥ తృ రా 2-17 పూర్వా రా 10-48 శే వర్జ్యం సా 6-55 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ శ్రావణ శు॥ ద్వితీయ
బుధవారము

జిన్నాగారికి మహదవకాశము

భారతేతిహాసములో ఆగస్టు 12 వ తేదీ చరిత్ర ప్రసిద్ధము కాగలదు. కేంద్రమున తాత్కాలిక ప్రభుత్వమును స్థాపించ సూచనలు చేయవలసినదిగ రాజప్రతినిధి కాంగ్రెసు అధ్యక్షునికోరెను. రెండువందల సంవత్సరముల అనంతరము తిరిగి భారతీయులతో కూడిన ప్రభుత్వము ఢిల్లీయందు ఏర్పడనున్నది.

రాజప్రతినిధి ఆహ్వానము, కార్యవర్గము మొన్న తీర్మానము చేయుటకు ముందే అధ్యక్షుడు నెహ్రూ కందియుండును. అందువల్లనే కార్యవర్గతీర్మానములో ముస్లిములీగు బొంబాయి నిర్ణయమునకు విచారము తెలిపి, 16 మే అమాత్యప్రతిపాదనలను "పరిపూర్ణముగ ఆమోదించుచున్నామ"ని తెలియచేసిరి. వర్గీకరణ విషయమున ప్రతిపాదనలలో కల విరుద్ధభావములే తమ పూర్వ వ్యాఖ్యానమునకు కారణమని తెలిపిరి. రాష్ట్రస్వాతంత్ర్యము మూల సూత్రమనీ, కాబట్టి వర్గములో చేరుటా, చేరకపోవుటా అని నిర్ణయించవలసిన అధికారము ప్రతి రాష్ట్రమునకు ఉండవలెనను అభిప్రాయముతో ప్రకటించిరి. కాంగ్రెసు, లీగులకు "ఆదర్శ దృక్పథములందు భేదమున్నప్పటికీ," "పారతంత్ర్యము నుండి సంపూర్ణ స్వాతంత్ర్యమునకు శీఘ్రముగ అధిగమించుచున్న ఈ పరివర్తన సమయములో" "భారత ప్రజల, వారి ప్రతినిధుల నడుమ అత్యధిక సహకారము అత్యవసరము. అపుడు పరిణామము, సులభమై అందరికి అనుకూలముగా నుండగలదు." అనేభావము 10 వ తేదీ తీర్మానమునకు మూలము. ముందు బ్రిటిషు ఆధిపత్యము తొలగే పరిస్థితిని సాధ్యమైనంత శీఘ్రముగ సాధించుటకు తీర్మానమీ విధముగ చేసినది. అంతేకాని కాంగ్రెసు తన పూర్వ దృక్పథమును వదలలేదు. ప్రప్రథమములో తీర్మాన మట్టి అభిప్రాయమును కలుగ జేసినప్పటికి తీర్మానము తరచి చూచిన దానికి ఆధారము లేదని తెలియగలదు. "వ్యాఖ్యానార్థములు, ప్రతిపాదనలలో తెలుపబడిన పద్ధతినే నిర్ణయింపబడును." అని తీర్మానము తెలుపుచున్నది.

అంతేకాక, ఇంతకాలము తాత్కాలికప్రభుత్వ నిర్మాణమునకు, తనకు సహాయము చేయవలసినదిగ రాజప్రతినిధికాంగ్రెసు, లీగులను కోరుచూనచ్చెను. ఇపుడలాకాక బాధ్యతను కాంగ్రెసునకు వప్పచెప్పెను. అందువల్ల "నాయకత్వము" రాజప్రతినిధినుండి, కాంగ్రెసుకు సంక్రమించినది. రాజ్యాంగ పరిషత్తులోనికి గాని, తాత్కాలిక ప్రభుత్వములోనికి గాని, లీగును రప్పించు బాధ్యత కాంగ్రెసుపైయున్నది. 16 జూను ప్రకటన ననుసరించి, 16 మే ప్రతిపాదనలను అంగీకరించిన వారినే తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణమునకు తీసికొనవలసియున్నది. రాజప్రతినిధి 16 జూన్ పథకమునకన్న 16 మే ప్రకటన అంగీకారమునకే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చెను. లీగు తన బొంబాయి సమావేశమున తన పూర్వాంగీకారమును ఉపసంహరించుకొనినది. ఈ సమావేశ సమయమున రాజప్రతినిధి లీగు అధ్యక్షుడు జిన్నాగారికి ఒక లేఖ వ్రాసినట్లు వార్తవచ్చినది. దాని అంశములు ఇంతవరకు బహిరంగముకాలేదు. లీగు 16 మే ప్రతిపాదనలు ఇపుడు తిరస్కరించినది. కాబట్టి రాజప్రతినిధి 16 జూన్ ప్రకటన క్రమము ప్రకారము తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణ భారము వహించమని కాంగ్రెసును కోరెను. ఈ పరిస్థితిలో కాంగ్రెసు ఒకవేళ లీగును కూడకట్టుకొనుటకు తన ప్రధాన ఆశయములకు భంగముకాకుండ వీలైనంతవరకు లీగును తృప్తిపరచుటకు ప్రయత్నించిన సంకల్పించిన అది స్వాభావికము, అవసరము కూడను. లీగును బ్రిటను, సమ్మతింపజేయుటలోనూ, కాంగ్రెసు సమ్మతింపజేయుటలోను విశేష తారతమ్యమున్నది. ఇపుడు కాంగ్రెసు, లీగను పక్షద్వయమునకే పరిష్కారములో స్థానముండునుగాని, మూడోపక్షమగు బ్రిటనుకు స్థానముండదు. ఈ పరిస్థితి చెడకుండ కాంగ్రెసు సర్దుకొని రావలసియున్నది. కాంగ్రెసే కనుక తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణ బాధ్యత వహించవలసిన, అనగా వ్యక్తులను అంగీకరించే అధికారము రాజప్రతినిధికి లేకపోయిన లీగు సహకారమును పొందుటకు వీలైనంతవరకు కాంగ్రెసు తన చేతులను అందీయవచ్చును.

కాంగ్రెసు కార్యవర్గతీర్మానము జిన్నాగారికి తృప్తినివ్వలేదు. తమ మామూలు ధోరణి ననుసరించి 'ఇది లేదు' 'అది లేదు' అని ప్రశ్నలు వేయుటతప్ప నిర్మాణయుతమైన, సహాయకారి అయిన ఒక సూచనను కూడ ఆయన చేయలేదు. ఎంతవరకూ తమ మతులు తమ ఇష్టము వచ్చినట్లు అంగీకరింపబడలేదను విమర్శతప్ప, ఇతరపక్షము లున్నవనీ, తమ ఆదర్శములు తమకెంత ప్రియమైనవో, వారివి వారికంత ప్రియమైనవని ఆయన గ్రహింప తిరస్కరించుచున్నాడు. జిన్నా అంగీకారము లేనిదే తొలగిపోమని బ్రిటిషు ప్రభుత్వ మనుటవల్ల, తాను కోరినది సంక్రమింపకుండా పోవలదని జిన్నాగారనుటవల్ల, కాంగ్రెసు ఆయన అడిగినదల్లా అంగీకరించి, ఆతనికి ఒక సాధనోపాయముగ మారజాలదు. 16 మే పథకము బ్రిటను ఇచ్చినది కాని కాంగ్రెసు ఇచ్చినది కాదు. దానికి కాంగ్రెసు తీసిన అర్థము తమ కంగీకారము కానియెడల బ్రిటనును తప్పు పట్టవలెను గాని కాంగ్రెసును పిట్టుటలో అర్థమేమున్నది? అన్నాము రాష్ట్ర జనాభా అత్యధికసంఖ్యాకులు మహమ్మదీయేతరులైనపుడు ఆ రాష్ట్ర శాసనసభలోని ప్రతినిధులు లీగేతరులైనపుడు, లీగు ఆశయములకనుకూలముగా వారు తీర్మానించలేదని విమర్శించుటలో అంత అర్థము యున్నది. రాజ్యాంగ నిర్మాణ పరిషత్తులో కాంగ్రెసు "బండ మెజారిటీతో" లీగునుత్రోసివేయనున్నదని జిన్నాగారనుచున్నారు. అంతే కాని ఆ బండతత్వమును, తన మైనారిటీకి సంక్రమింప చేయవలెనని ఆయన చూచుచున్నట్లు గ్రహించుటలేదు. ప్రజాప్రభుత్వములో మెజారిటీకి ఎప్పుడూ ఆధిక్యత తప్పదు. జిన్నాగారు ఆసహజ క్రమమును తలక్రిందు చేయుదలచుచున్నారు. లేనియెడల అన్నామును ముస్లిము రాష్ట్రవర్గములో చేర్చమనరు. బి. సి. గ్రూపులలోని మహమ్మదీయేతర ప్రజకు ముస్లిము రాజ్యమన్న అవిభాజ్య భారతము ఎడల జిన్నాగారికి ఎంత అసంగీకారమో వారికి అంత అసంగీకారమని గుర్తించి యుందురు.

ఇపుడు మొట్ట మొదటిసారిగా కాంగ్రెసు ప్రత్యక్షముగా లీగుకు రాజీ సూచన చేసినది. జిన్నాగారి కిది చరిత్రాత్మకమైన అవకాశము. భారత స్వాతంత్ర్య సమరము నడిపినది కాంగ్రెసు. నేడు భారత ప్రజ స్వాతంత్ర్యద్వారము వద్దనున్న అది కాంగ్రెసు త్యాగమువల్లనే; కాంగ్రెసు ఆదేశము ననుసరించి అనేకులుప్రాణములను ధారపోయుటవల్లనే; అంతే కాని జిన్నాగారికందులో భాగములేదు. వారు ప్రతికూలురుగ నున్ననూ, ఆగస్టు ఉద్యమము నడచినది. కాంగ్రెసు ఇపుడైననూ, ఒంటరిగ స్వాతంత్ర్యాధికారమును అందిపుచ్చుకొనగలదు. స్వాతంత్ర్య సిద్ధికి పోరాటము సాగించగలిగినపుడు స్వాతంత్ర్య రాజ్యాధికారమును కూడ వహించగలదు. అదిదానికి సహజపాత్ర. కాని, "రాజ్యాధికారము భారతప్రజలకు ఆశించుచున్నది గాని కాంగ్రెసుకు కాదు." అని ఆగస్టు తీర్మానములో వెల్లడించిన సూత్రము ననుసరించి భారతప్రజ అందరి సహకారమును అపేక్షించుచున్నది. లీగు సహకారమునకు విజ్ఞప్తి చేసినది. ఈ సత్యమును గమనించి కాంగ్రెసుతో రాజీపడవలెను. లేదా లీగు అరణ్యముల పాలు కావలసివచ్చును. బ్రిటిషు వత్తాసుమీద లీగు తన సౌధమును నిర్మించినది. బ్రిటనును ఇక నమ్మకొని లాభము లేదని మొన్న లీగుకొన్నిలు సమావేశములో జిన్నాగారనిరి. ఇపుడైననూ కాంగ్రెసుతో రాజీపడదరేమో చూడవలసియున్నది. కాంగ్రెసు స్నేహపూర్వక సూచన చేసినది. దాని నందుకొనుభారము లీగు మీద నున్నది.

ప్రభుత్వోద్యోగుల జీతాలు

మంత్రివర్గం ఉపసంఘం
విచారించును

మదరాసు, ఆగస్టు 13: మదరాసు మంత్రివర్గం సమావేశం గవర్నరుగారి అధ్యక్షతను నేడు జరిగెను. రాఘవమీనన్ గారు తప్ప తక్కిన 12గురు మంత్రులు హాజరయ్యిరి.

ప్రభుత్వోద్యోగుల జీతాలవృద్ధినిగూర్చి చర్చించిరని, రూ 200 నెలజీతానికి తక్కువగలవారందరికి యెట్టి అధికసౌకర్యాలు యివ్వాలను విషయం విచారించి త్వరలో శిఫార్సుచేయుటకు మూడుగురు మంత్రులు ఉపసంఘంగా నియమింపబడిరని తెలియుచున్నది.

వస్తునిర్మాణం పన్ను ఎక్కువచేయుటగూర్చి రెవెన్యూమంత్రిగారే ఆలోచించి సూచనలు చేయుటకును, మద్యనిషేధం అమలు జరుపు కార్యము చాల్లుతిల్లాలలో పోలీసుశాఖవారికి, నాల్గుజిల్లాలలో ఎక్సైజుశాఖవారికి ఒప్పగించి, ఎవరు బాగా పనిచేయగలరో చూచుటకు నిశ్చయింపబడినదని తెలియుచున్నది.

కాంగ్రెస్ సంసిద్ధత

1 పేజి తరువాయి

యి వేవల్ పంపిన ఆహ్వానాన్ని గురించే అందరూ చర్చిస్తున్నారు. ఇంతలో కాంగ్రెసు కార్యవర్గ శనివారం తీర్మానంపై జిన్నాగారి ప్రకటన రేడియోద్వారా వినవచ్చింది. అంతవరకూ తీవ్రంగా ఏకోలాలోచనలు చేస్తున్న కాంగ్రెసు ప్రముఖులందరు జిన్నాగారి విమర్శనిని పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వడం ప్రారంభించారు.

రాజప్రతినిధి అనుసరించిన మార్గమే సరి అయిందని ఇక్కడ అందరూ అంటున్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉంటాడు. కొత్తతాత్కాలిక ప్రభుత్వంలో. ఇతరసభ్యుల జాబితాకూడా దాదాపు పూర్తిఅయింది. జిన్నాగారి విషయమే తేలవలసి ఉంది. జిన్నాగారు తాత్కాలికప్రభుత్వంలో చేరకపోతే అజ్ఞాతవాసంలోకి పోవలసి ఉంటుంది.

తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత, రాజ్యాంగపరిషత్తు వ్యవహారం ఎంత తాపీగా జరిగినా కాంగ్రెసువారేమీ కలత చెందరు. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కాకుండా ఉంటే పరిస్థితి మరోమాదిరిగా ఉండేది.

చరిత్రాత్మక దినం

1946, ఆగస్టు 12 సోమవారం భారతేతిహాసంలో అత్యంత ప్రధానమైన రోజుగా ఉండబోతుంది. ఆ రోజున భారత రాజప్రతినిధి, భారతీయ ప్రజల తరఫున కేంద్రప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కాంగ్రెస్ అధ్యక్షుడిని కోరాడు. అధ్యక్షుడు ఆ కోరికను మన్నించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాడు.

ఈ సంఘటనకు కాంగ్రెస్‌వారు అంత ఎక్కువగా సంతోషించడంలేదు. తమ ఇబ్బందులు ఇప్పుడే ప్రారంభం అవుతూ ఉన్నవని వీరు నుత్తించారు. రాజప్రతినిధి ఆహ్వానం మీద వీరు దీర్ఘంగా చర్చించారు. అంగీకరిస్తే ఉండే ప్రయోజనాలు అంగీకరించకపోతే ఉండేనష్టాలు గురించి శ్రద్ధగా ఆలోచిస్తున్నారు.

రాజప్రతినిధి ఆహ్వానాన్ని పురస్కరించుకొని, నెహ్రూ ఏర్పాటుచేసే ప్రభుత్వం అధినివేశ ప్రతిపత్తి కలిగిఉంటుందనీ, ఇతరదేశాల్లో భారతదేశ రాయబారాలను ఏర్పాటు చేయుహక్కు అధికారం ఉంటుందనీ అనుకుంటున్నారు. రాజప్రతినిధి పండిట్ నెహ్రూకు పంపిన ఆహ్వానం గురించి కార్యవర్గసభ్యులకు చాలాకాలం క్రితమే తెలుసును. కాని ఆ సంగతి వెల్లడిచేయరాదని నెహ్రూ చెప్పాడు. రహస్యంగా ఉంచుతామని అందరూ ప్రమాణాలు తీసుకొన్నారు. ఆ ప్రకారం రాజప్రతినిధి ప్రకటన వెలువడేవరకూ ఎవ్వరూ ఏమీ బయటపెట్టలేదు.

కాంగ్రెసు, వైస్రాయి, ముందుగా మాట్లాడుకొనే ఒకేవిధ ఢిల్లీనుంచీ, వర్ధా నుంచీ ఈ సమాచారం వెల్లడిచేయబడిందని, అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

మే 16 వ తేదీ ప్రకటనను లీగూ, సిక్కులూ హర్షించినందునా కాంగ్రెసు ఒక్కటే ఆ ప్రకటనను అంగీకరించి ఉన్నందువల్లా తాత్కాలిక ప్రభుత్వస్థాపనా బాధ్యతలు కాంగ్రెసుకు వప్పగింతపెట్టడం తప్ప బ్రిటిష్‌ప్రభుత్వానికి వేరుమార్గంలేదని వర్ధా అభిజ్ఞవర్గాల అభిప్రాయమై ఉన్నట్లు తెలుస్తున్నది.

తాత్కాలిక ప్రభుత్వ సభ్యులజాబితా ఈవారంగానీ, వైవారంగానీ ప్రకటింపబడవచ్చునని అనుకుంటున్నారు. పండిట్ నెహ్రూ మంగళవారంబొంబాయికివెళ్లి అక్కడ కొన్నాళ్లుండి, అక్కడ్నుంచి ఢిల్లీ వెళతారు.

తాత్కాలిక ప్రభుత్వంలో చేరవలసిందిగా లీగ్‌కు ఆహ్వానాలు పంపుతారు. లీగ్ నిర్ణయానికి రావడానికి కొంతవ్యవధి ఇస్తారు. కాంగ్రెస్‌వారు రెండుజాబితాలను ఒకటిలీగ్ ప్రతినిధులతోనూ, రెండవదిలీగ్ ప్రతినిధులు లేకుండానూ తయారుచేస్తారని కూడా తెలుస్తున్నది.

కాంగ్రెసువారు రాజప్రతినిధి ఆహ్వానాన్ని అంగీకరిస్తూ ఎలాంటి మరపులూ జరుగలేదనీ అల్పసంఖ్యాకసమస్య పరిష్కార బాధ్యతను కూడా కాంగ్రెసే వహిస్తుందనీ ఒక ప్రముఖ కాంగ్రెసు నాయకుడు చెప్పాడు.

రేపటివారం నెహ్రూ వార్ధావస్తూ నాగపూర్‌లో ఆగినప్పుడు రాజప్రతినిధి ఆహ్వానం ఆయనకు అందచేయబడింది. ఈ అయిదు రోజులూ కార్యవర్గం ముందు కార్యక్రమాన్నిగురించి చర్చించింది. కాంగ్రెస్‌తో సహకరించుటకు లీగ్ సమ్మతించని పరిస్థితుల్లో ఏంచేయాలనే విషయమై కాంగ్రెస్ కార్యవర్గం చర్చించింది. మద్రాసు ప్రధాని మంత్రులతో మాట్లాడుతూ అల్లరు లణచడానికి అవసరమైన చర్యలను తీసుకోడానికి తన ప్రభుత్వం వెనుకాడదని ప్రకటించాడు. అదేకాంగ్రెస్ వైఖరిగా ఇక్కడ అనుకొంటున్నారు.

జిన్నాగారి విలేకరి ప్రకటనను చూచి తరువాతకూడా లీగ్ సహకరించవచ్చునని కాంగ్రెస్‌వారు ఆశిస్తున్నారు.

బెంగాల్ ప్రధాని ఇటీవలి బెదరింపును గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడొకడు ఇలా అన్నాడు. "బెంగాల్ సర్వస్వతంత్ర రాష్ట్రం అని ప్రకటించుకునే యెడల ఒక్కగింజైనా ఆ రాష్ట్రానికిపోదు. తిండిలేక ప్రజలు మాడిపోవాల్సి వస్తుంది. ఆ పరిస్థితి నెదుర్కొనడానికి కేంద్రప్రభుత్వం తగినచర్య తీసుకుంటుంది.

"సింధు మంత్రివర్గం వచ్చే రాష్ట్రశాసనసభాసమావేశంతో ఎగిరిపోతుంది. ఇక అప్పుడు భారతదేశం మొత్తం మీద ఒకే ఒక లీగ్ ప్రభుత్వం ఉన్న రాష్ట్రి ఉంటుంది. బెంగాల్‌కు స్వస్వరూపజ్ఞానం కలిగించడానికి ఎంతోకాలం పట్టదు"

నెహ్రూ-వైస్రాయి సమావేశం తేదీ ఇంకా నిర్ణయంకాలేదు. వచ్చే వారంలో నిర్ణయం కావచ్చు. వర్ధా-ఢిల్లీ టెలిఫోను తీగలు విరామంలేకుండా పని చేస్తున్నవి. ఇతరులెవరైనా మాట్లాడాలనుకుంటే "వీలులేదు" అని టెలిఫోను అధికారులు చెప్తున్నారు.

ఇతర తీర్మానాలు

కాంగ్రెస్ కార్యవర్గం తూర్పు ఆఫ్రికాలోని భారతీయులను గురించి ఇతర దేశాలకు భారతీయ కార్మికులను పంపడం గురించీ గోవా పోరాటం, సంస్థానాల్లో ప్రజామండలి స్థాపననుగురించీ తీర్మానాలు చేసింది.

బ్రిటిష్‌వర్గాల హర్షం

కేంద్ర ప్రభుత్వ నిర్మాణం విషయంలో రాజప్రతినిధి ఆహ్వానాన్ని కాంగ్రెసు అంగీకరించినందుకు బ్రిటిషు అధికార, అనధికారవర్గాలవారు సంతసం వెల్లడించారు.

రాజప్రతినిధి చర్యను సమర్థిస్తూ టైమ్స్ పత్రిక సంపాదకీయం వ్రాసింది.

గాంధి-వేవెల్ సమావేశం

పండిట్ నెహ్రూ-లార్డ్ వేవెల్ సమావేశానికి ముందుగానీ, ఆతరువాతగానీ, గాంధి-వేవెల్ సమావేశం జరుగవచ్చునని తెలుస్తూ ఉంది.

రాజప్రతినిధి నెహ్రూకు పంపిన లేఖ నాగపూర్ గవర్నరు ద్వారా రాష్ట్రపతికి అందచేయబడింది. నెహ్రూ సమాధానాన్ని కూడా కాంగ్రెస్ కార్యదర్శి నాగపూర్ గవర్నమెంటు భవనంలో బట్వాడా చేసినట్లు తెలుస్తున్నది.

సిఖ్కుల నిర్ణయము

లండన్, ఆగస్టు 11: ఈరోజు ఉదయము సిఖ్కు రాయబారులు వర్ధానుంచి తిరిగి రాగానే 30మంది సిఖ్కునాయకులు-శాసనసభా సభ్యులున్నూ వివిధరాజకీయ పార్టీలకు చెందినవారున్నూ సమావేశము అయినారు. సిఖ్కులు రాజ్యాంగ పరిషత్తులో ప్రవేశించడమా లేక లోగడచేసిన తీర్మానముప్రకారము బహిష్కరించడమా అనే సమస్య బయలుదేరింది. పంథీల సంఘాధ్యక్షుడున్నూ, ఆకుపరు సిఖ్కునాయకులతో కాంగ్రెసు అధికారవర్గము వారివద్దకు రాయబారమువెళ్లి వచ్చిన కలనలో నిరంజన్ సింగుజిల్ ఈవిధముగా చెప్పినాడు. "ఈరోజు సమావేశములో అన్ని అంశాలూ ఆలోచించినారు. అయితే ఏదీ నిశ్చయము అని నిర్ణయము కాలేదు. ఆగస్టు 14 తేదీ పెద్ద సభ జరుగుతుంది. అదిచాలా ముఖ్యము అయిన సమావేశము. అప్పుడు సిఖ్కుల భవిష్యత్తును గురించిన అన్ని ముఖ్యాంశాలున్నూ నిర్ణయము చేస్తారు."

వర్ధాలోనూ, ఢిల్లీలోనూ ఆయన చేసిన ప్రకటనలవల్ల సిఖ్కులు రాజ్యాంగ పరిషత్తును బహిష్కరిస్తూ చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకొంటారు అనే అభిప్రాయము కలిగింది అని చెప్పగా కలనల్ నిరంజన్‌సింగు జిల్‌గారు ఈవిధముగా చెప్పినారు. "సిఖ్కులు రాజ్యాంగ పరిషత్తులో ప్రవేశిస్తారని నిశ్చర్వగానేను ఇంతవరకూ ఎన్నడూ చెప్పి ఉండలేదు. అది పంథీల సంఘమువారు ఏయితరుల ప్రోద్బలమూ లేకుండా స్వతంత్రబుద్ధితో నిర్ణయించవలసిన విషయము." రాజప్రతినిధి పంథీలసంఘమువారితో ప్రమేయము కలుగచేసుకొన్నాడా అని ప్రశ్నించగా కలనల్ జిల్‌గారు లేదు అని చెప్పినారు. "అయితే రాజప్రతినిధి కోరేట్లయితే ఆయనను కన్నులు సుకొని మాట్లాడుతాము. భారతదేశ సమస్యా పరిష్కారానికి బ్రిటిషు ప్రభుత్వమువారు చాలా ముఖ్యము అని పంథీల అభిప్రాయము" అని కలనల్ జిల్‌గారు చెప్పినారు. (అ. ప్రె. అ)

హిందీ, ఉర్దూ రివోర్టర్లను నియమించుటకు చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: ముందు ఆలోచనతో ప్రజాప్రతినిధి పరిషత్ కార్యాలయాధికారులు కొన్ని చర్యలు తైకొనిరి. ఈ చర్యలను రాజ్యాంగ నిర్మాతలు అంగీకరించినట్లయిన స్వతంత్ర భారత జేశ రాజ్యాంగవిధానము జాతీయభాషలలో వ్రాయబడవలెనను మహాత్ముని కల నిక్కమగు అవకాశము కలదు.

ప్రజాప్రతినిధిపరిషత్తు కార్యక్రమములో కొంత భాగము భారతదేశభాషలలో, బహుశః హిందీ లేక ఉర్దూలో జరుగవచ్చునని ఊహించి రాజ్యాంగసలహాదారుని కార్యాలయము వారు హిందీ ఉర్దూ రిపోర్టర్లను నియమించుటకు చర్యలు తైకొనియున్నారు. ఇందు విషయమై రాజ్యాంగ సలహాదారుడు యదమిద్ధముగా యెట్టి సలహా యివ్వలేదని అధికార వర్గములలో నిచారింపగా తెలిసినది. వినస్పటికి ప్రజాప్రతినిధి పరిషత్తుకు ఎన్నుకొనబడిన ప్రతినిధులను బట్టి చూచినను భాషా సమస్యపై కాంగ్రెసువారు వెల్లడించిన అభిప్రాయమును బట్టి చూచినను చర్చలు జాతీయ భాషలలో జరుగు అవకాశము లేకపోలేదు. భారతరాజ్యాంగ నిర్మాణము గూడ ఈ జాతీయ భాషలలోనే జరుగు అవకాశము లేకపోలేదు. (అమెరికన్ అ. ప్రెస్.)

డార్డనెల్స్ ద్వారా నౌకల రాకపోకలు

మాంట్రో ఒడంబడిక సవరణ

ఇస్తాన్‌బుల్, ఆగస్టు 11: డార్డనెల్స్ ద్వారా శాంతి, యుద్ధకాలాల్లో నౌకల రాకపోకలకు సంబంధించిన మాంట్రో కన్వెన్షన్, అంతర్జాతీయ ఒడంబడికల సవరించవలసిందిగా సోవియట్ రష్యా కోరినట్లు అనధికారవర్గాలద్వారా తెలియవస్తున్నది.

ఈవిషయమై పాట్స్‌డాంలో బ్రిటన్, అమెరికా, రష్యాప్రభుత్వ ప్రతినిధులు వెనుక చర్చించియుండిరి. జరుగవలసిన మార్పులకు సంబంధించిన సూచనలను టర్కీ-ప్రభుత్వానికి పంపుట కప్పుడు నిర్ణయమైనది. ఆప్రకారం రష్యా టర్కీకి సుక్రవారంరాత్రి ఈ సూచనలను అందచేసింది.

టర్కీ మంత్రివర్గం సమావేశమై రష్యా సూచనలను చర్చించింది. త్వరలోనే రష్యాకు సమాధానం పంపబడుతుందని తెలుస్తున్నది.

ఇరాన్ విషమస్థితి

తెహరాన్, ఆగస్టు 12: ఇవ్వాళ ఈ నగరవాతావరణం బహు విషమంగాఉంది. రాజకీయవేత్తలూ, విశేష రాజకీయజ్ఞులూ 'ఏక్షణాన అయినా ఏదో జరగవచ్చు' నంటున్నారు.

ఇందుకు ఈ దిగువ కారణాలు చెప్తున్నారు. (1) ప్రధాని ఘవామ్‌సుల్తానే ఒకకొత్త డెమోక్రాటిక్ పార్టీ ఏర్పరచినప్పటికి ఎడమపక్షమైన తుదేపార్టీవారు తిరిగి కార్యకలాపాలకు పూనుకొన్నారు. (2) కార్మికమంత్రి ముజఫర్ ఫిరోజ్ కార్మిక సమస్యలనుగురించీ పనివాండ్ల ఇబ్బందులను గురించీ వ్యవహరించ వలసింది తన మంత్రివర్గమేనని ప్రకటించాడు. (3) సైన్యంలోనివారు రాజకీయాలలో పాల్గొనరాదని ప్రధాని ఉత్తరువు చేశాడు.

సైబుయితీ దిశనున్న ఖుజిస్తాన్ రాష్ట్రంలోని అరబ్ షేకుల ఇబ్బందులను విచారించడానికని ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులు ఇవ్వాళ అక్కడికి బయలుదేరి వెళ్లారు.

చైనా నుంచి అమెరికా సేనల నిర్గమనం

నాన్కింగ్, ఆగస్టు 12: అమెరికా నౌకలు కొన్ని త్వరలోనే చైనానుంచి వెళ్లిపోతాయని చైనా ప్రభుత్వాధికారులు ప్రకటించారు.

పీకింగ్‌లోని అమెరికన్లు తమకు ఏ క్షణానయినా చైనానుంచి వచ్చివేయవలసివస్తున్న ఉత్తరువు రావచ్చునంటున్నారు.

జనరలిస్సిమో చాంకైషేక్ బుధవారం నాడు చేయనున్న ప్రకటనకై దేశమంతా ఎదురుచూస్తున్నది. ఆయన తుది క్షణంలో తిరిగి కమ్యూనిస్టులకు రాయితీలు ఏమైనా ఇచ్చి పరిష్కారంకోసం ప్రయత్నిస్తాడా లేక, ఇదివరకటి ధోరణినే పునరుద్ఘాటిస్తాడా అన్నది ఆ ప్రకటనతో తేలుతుంది.

చైనాపత్రికలు నిన్న అమెరికా ప్రత్యేక ప్రతినిధి జనరల్ జార్జిమార్షల్, చైనాలోని అమెరికా రాయబారి జాన్ లీటన్ స్టూవార్ట్, శాంతికోసం తాము చేసిన యత్నాలు విఫలమైనాయని చేసిన ప్రకటనను ప్రముఖంగా ప్రచురించాయి. విఫలం కావడానికి కారణాలు వివరీకరిస్తూ ప్రధాన వ్యాసాలుకూడా వ్రాశాయి. కమ్యూనిస్టులు ఋజుమార్గం అనుసరించలేదని కొన్ని, మధ్యవర్తిత్వం అవసరమేనని కొన్ని వ్రా

కార్బోలా

బాల సంతర్పణి

కలైకాస్:—కి కుర్కరన్ చెంబర్ ఆఫ్ మెడికల్ కామర్స్, 250, మద్రాసు
స్టోర్సు:—దాదా అండు కంపెనీ, మద్రాసు
మరి యూర్యోలో అన్ని పాపులరు మందులు దొరుకును

PHYNAZOL

The Ideal
SOLID DISINFECTANT

మెటల్ కంటెయినర్సులో దొరకును.

½ పౌను డబ్బీ	రు	1/12/- ఒక్కొక్కటి
1 పౌను ..	..	3/4/- ..
5 పౌన్లు ..	..	15/8/- ..
10 పౌన్లు ..	..	30/8/- ..
50 పౌన్లు ..	..	3/- పౌను ఒకటికి.

8 ఔన్సుల టిన్నులలో రి. డి. టి. గూడ దొరకును. టిన్ను 1 కి వెల రూ. 2-8-0.
వివరములకు:

The INDIA WATERPROOFING & DYEING WORKS
60, 2, DHARAMTALA STREET, CALCUTTA
PHONE: CAL. 388 GRAM: TEXOLQUIN

డిస్ట్రిబ్యూటర్సు:—(1) మైసూర్ అండ్ కూర్గు మెనర్సు రమణలాల్ అండ్ కో., మైసూరు (2) మలబార్, కొచ్చిన్, తిరువాన్కూరు, కోయంబత్తూరు, వైనాడు సింగరేణి జిల్లాలు మెనర్సు టి. సన్ను & కో., లిమిటెడ్, కోయంబత్తూరు.

శ్రేష్ఠమైన కాఫీ

ముడిగింజలు, వేయించినవి, పొడిచేసినవి

టోకుగాను, చిల్లరగాను దొరకును.

మీ ఆర్డర్లను పంపుడు.

ప్లాంటర్సుకాఫీ ప్రాపగాండ

గుంటూరు.

GONORRHOEA

7 దినములో నయముచేయబడును లేదా డబ్బు వాపసు చేయబడును.

డాక్టర్ యస్. కె. చౌదరి,
ఎం. ఆర్. ఎ. యస్. (లండన్) చౌదరీ ఫార్మసీ
33/9, సురేంద్రనాథ్ బెనర్జీ రోడ్డు. కలకత్తా.

గుఱ్ఱం మార్కు
అమృతాంజనము

అదనపు మన్ను మానదలోటి అయిలుతదాయ పైనది

ఆహమ్మదాంజన్ డిపో,
పో. బా. నెం. 654, రాయపేట, మద్రాసు.

నిదర్శనాలు చూడడం ఆరోగ్యానికి భంగం. డబ్బు దండగ. జలుబు దగ్గులకు అమోఘ నివారిణి టుసనాల్ అనేక మంది యీ మందును వాడి సులభముగా రోగవిముక్తులైనారు. వీరి సలహాను అనుసరించండి.

TUSSANOL for COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA

కావలెను

వింటర్ తుర్ స్విస్ లైఫ్ అస్యూరెన్సుకంపెనీ, లి.

(స్విట్జర్లండులో స్థాపింపబడినది. మెంబర్ల లయబిలిటీ పరిమితము గావింపబడినది).

ఇండియా, బర్మా, సిలోన్‌కు బ్రాంచి మేనేజర్లు:

వాల్కార్టు బ్రదర్సు, బొంబాయి.

సమర్థులైనట్టియు, పలుకుబడి గలట్టియు ప్రతినిధులు, ఏజెంట్లు, ఆర్గనైజర్లు, చీఫ్ ఏజెంట్లు మున్నగు వారు వెంటనే, మద్రాసు రాష్ట్రమంతటా కావలెను. ఆకర్షణీయమైన షరతులు. వెంటనే మీ యోగ్యతాపత్రములతో వాల్కార్టు బ్రదర్సు 115, 116, ఆర్మీనియన్ స్ట్రీట్, పోస్టు బాక్సు 45, మద్రాసుకు దరఖాస్తు చేయుడు.

నోటీసు

మద్రాసు స్మాల్‌కాజ్ కోర్టు

S. C. No. 1660 of 1946

వాదులు: మెసర్సు ఎం. పెద్దరాజు & కో. ప్రతివాది: నరసుగడ్డి వెంగల్‌రెడ్డి.

వాదికి నీకు జరిగిన లావాదేవీల బాపతు బాకీ రు 119 లు ఖర్చులతో రాబట్టుకొనుటకు వాదిచే నీమీద వేయబడిన పైదావా విచారణకు ది 20-8-46 వ్యాని జడ్జిగారియెదుట వాయిదా వేయబడినది. ఆనాడు హాజరు కానిచో నీపరోక్షమున దావా పరిష్కరింపబడును.

మద్రాసు 9-8-46 } టి. త్యాగరాజన్, వాదుల తరపు అడ్వకేటు.

బెజవాడ డి॥ ము॥ కోర్టులో

P. Os. 309/46

వాది: దామెర శోభనాద్రయ్యగారు.

ప్రతివాది: అప్పన సత్యనారాయణ ఆయిల్ ఫరం, రాజమండ్రి.

పైనెంబరులో ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తము 23-8-46 తేది వాయిదా వేసినారు. సదరు వాయిదారోజున ప్రతివాది తనకుగల ఆక్షేపణలు తెలియపర్చుకొననియెడల యెక్సుపార్టీ చేసి వారిపరోక్షమున డిక్రీ యిచ్చెదరు గనుక తెలియపర్చడమయినది.

డి. శేషాద్రిశాస్త్రి,
వాది తరపు వకీలు.

టీ పొడి పొట్లాలు

పౌను మరియు ½ పౌను పొట్లాలు, పౌను 1-కి రు 1-4-0 చొప్పున. ¼ పౌను పొట్లాలు పౌను 1-కి రు 1-5-0 చొప్పున, హోటల్ బ్లెండెడ్ డస్టు 1 పౌను ప్యాకెట్లలో పౌను 1-కి రు 1-6-0 చొప్పున దొరకును. కనీసపు ఆర్డరు— 60 పౌన్ల కేసు. కొనుగోలు దార్ల రైల్వే స్టేషన్ వరకు ఉచితముగా చేర్చబడును. ధరలు నికరం. అడ్వాన్సుతో ఆర్డర్లు పంపవలెను.

The Bluehills Tea Company,
Mettupalaiyam, Nilgris.

భద్రకాళేశ్వర లేహ్యం

ఇది మేహములు, విక్కాక, విస్రత్తువ, శుక్లస్రవము అతిమూత్రము మొదలగువాటిని ఖండించి, మంచి బలమును వీర్యవృద్ధిని కలిగించుటలో అద్భుతమయినది. ½ డబ్బీలు దానము. 20 తులముం డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి (నెల్లూరుజిల్లా.)

కేంద్ర ప్రభుత్వము బియ్యము ఇవ్వకపోతే

మద్రాసు రాష్ట్రములో రేషన్ ఇంకా తగ్గుతుంది

ఆహారశాఖామంత్రి ప్రసంగము

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కేంద్ర ప్రభుత్వమువారు వాగ్దానము చేసిన బియ్యము ఏ ఆలస్యమూ లేకుండా వెంటనే మద్రాసు రాజధానికి సరఫరాచేయకపోయేట్లయితే ఇప్పటి రేషన్‌ను ఇంకా తగ్గించవలసిన దురవస్థ వస్తుందని మద్రాసు ఆహారశాఖా మంత్రి రాఘవ మీనన్ గారు యిక్కడ చెప్పినారు. మద్రాసు రాజధానికి అందులో ప్రత్యేకముగా మలబారుకు బియ్యము వెంటనే సరఫరా కావలెననీ అక్కడి పరిస్థితులు ఇప్పటికే తారుమారు అయిపోయినవనీ ఆయన చెప్పినాడు. ఆహారశాఖామంత్రుల సమావేశాన్నిగురించి రాఘవమీనన్ గారు ఈవిధముగా చెప్పినారు.

"పన్నెండుఅవున్సులకన్నా రేషన్‌ను తగ్గించేట్లయితే దేశము ధ్వంసముఅయిపోతుందని తీర్మానముచేయడము సులభము. ఈ తక్కువరేషన్‌ను ఇవ్వడానికి మద్రాసు రాష్ట్రములో తిండిగింజలు లేవు. ఇది యదార్థము. విదేశాలనుంచి తిండిగింజలు తెప్పించడానికి భారతదేశ ప్రభుత్వమువారు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ధాన్యసంగ్రహణము ప్రభుత్వము వారి ఏకాధికార వ్యాపారముగా చేయ నిశ్చయించినారు." ఇంకా ఈసందర్భములో రాఘవమీనన్ గారు ఈవిధముగా చెప్పినారు. "12 అవున్సుల రేషన్‌కున్నూ మద్రాసురాష్ట్రములో 8 అవున్సులు మాత్రము బియ్యము ఇస్తున్నారు. మద్రాసురాష్ట్రమువారు మొక్కజొన్నలుకానీ ఇంకా యితర తిండిగింజలుకాని తినడానికి అలవాటుపడినవారుకారు. అందువల్ల 8 అవున్సుల రేషనే యిస్తున్నట్లు అంతే ప్రజలు వాడుకొంటున్నట్లు భావించవలెను."

మదరాసుకి బియ్యం

మదరాసు, ఆగస్టు 9: బర్మాలోనున్న భారతీయులు మదరాసు రాష్ట్రవాసులకు 10,000 టన్నుల బియ్యం ఉచితంగా పంపిరి. అందు సగం 500 బస్తాలు "జలగోపాలు" అను స్టీమరులో మదరాసు చేరినవి. సింధియా కంపెనీవారు ఉచితంగా తెచ్చిరి.

మదరాసు వ్యవసాయపు సంఘం

మదరాసు, ఆగస్టు 12: మదరాసు ఎగ్రికల్చరు చేంబరు కార్యవర్గసభ 10 వ తేదీన బి. రామచంద్రరెడ్డిగారి అధ్యక్షతను జరిగినపుడు మదరాసు ప్రభుత్వంవారి వ్యవసాయపు పన్ను సూచన ఖండించుచు తీర్మానించబడెను. ఈ సమయమున యిట్టిపన్ను విధించుట వ్యవసాయదారులకేగాక ప్రజలందరకు నష్టదాయకంగనుక యీవిషయం ప్రభుత్వంవారికి నచ్చజెప్పరాయబారం పెడలుటకు తీర్మానించబడెను.

1946-47 సం॥ ధాన్యాల ధరలు నిరిటికన్న ఎక్కువగ నిర్ణయించాలని, వస్తు విక్రయం పన్ను ఎక్కువ చేయరాదని తీర్మానించబడెను.

ఫిర్కా స్వయంసమృద్ధివిధానము ననుసరించిన స్థానిక పుడపుడే ప్రారంభించిన ప్రాతస్కీములు నిలిపివేయరాదనియు, పెట్రోలులారీలు, ఎలక్ట్రికు మోటారులు, బోరింగు యంత్రాలు వ్యవసాయపు పనిముట్లు వ్యవసాయదారులకు కంట్రోలు ధరలకు అందజేయాలనియు కోరుచు తీర్మానించబడెను.

గోదావరి డెల్టాయందు కోయంబత్తూరు నందు యిపుడున్న ఇరిగేషను సౌకర్యాలు వృద్ధిచేయాలని కోరబడెను.

ఇండియాలో దశాంస నాణెములను అనుసరింపరాదని ఇండియా ప్రభుత్వంవారికి జబాబుగా యీ సంఘంవారు తెలిపిరి.

తెనాలితాలూకా రైతుసంఘం

తెనాలి, ఆగస్టు 10: తెనాలితాలూకా రైతుసంఘంవారు సమావేశమై అగ్రస్థాయిన గుంటూరు కార్మిక నాయకులను విడుదల చేయాలని ప్రార్థిస్తూ ప్రభుత్వం వారికి మహజరు పంపారు అని సమావేశాధ్యక్షులైన వాసిరెడ్డి నారాయణరావుగారు ప్రకటిస్తున్నారు.

హింసాధర్మాబాయులబోర్డు కమీషనరు బి. వి. కృష్ణరావుగారు యీ నెల 21 వ తేదీన మదరాసు విజిచి, గుడివాడ, ఆచంట బల్లిపాడు తాళ్లరేవు, ద్రాక్షారామ, కోరుకొండచూచి సెప్టెంబరు 12 వ తేదీకి మదరాసు వత్తురు.

లీగు వైఖరి మారదు

(1 పేజీ తరువాయి)

ఇట్లగుటచేత మేమెవరితో కలియవలెనన్నా ఏ ఉద్దేశ్యముతో కలియవలెనని కాంగ్రెసువారు మమ్ములను కోరుచున్నారు? అని జిన్నాగారడిగిరి.

'బ్రిటిష్ అమాత్య ప్రణాళికను సంపూర్ణముగా అంగీకరించుచున్నట్లు కాంగ్రెస్ ప్రకటనతెలిపెను. ఆ ప్రకటనలోనే అమాత్య ప్రకటనలో పరస్పర విరుద్ధముగా నున్న అంశములను తొలగించులాగునను, అమాత్యులు వదలివేసినదానిని పూరించులాగునను తాము దానికి వ్యాఖ్యానము చేసినట్లు కాంగ్రెసువారు చెప్పిరి. వారిట్లనుట అసంగతముగా నున్నది. పరస్పరవిరుద్ధముగా నున్న అంశములను తొలగించుటకును, వదలివేయబడిన దానిని పూర్తిచేయుటకును వారికి స్వాతంత్ర్యమున్నదని దీనికర్థముగదా? ప్రకటనలో నిర్వచింపబడిన సిద్ధాంతమునకు అనుగుణమెట్లగును? పరస్పరవిరుద్ధముగా నున్న అంశములేవి? వదలివేయబడిన అంశములేవి? అని జిన్నాగారడిగిరి.

'రాష్ట్రములు వర్గములలో చేరుటా, చేరకపోవుటా అను విషయమును నిర్ణయించు అధికారమును కాంగ్రెస్‌వారు వార్ధాతీర్మానముద్వారా తమ చేతులలో నుంచుకొనుచున్నారు. ఇందుకు లీగువారు ప్రతికూలముగా నున్నారు. అని జిన్నాగారనిరి.

ఇంకొకవిషయము; అమాత్యప్రకటనకు వ్యాఖ్యానము గా వించు విషయమును యెవ్వరు నిర్ణయించెదరు? ఏ పద్ధతిద్వారా నిర్ణయించెదరు? ప్రకటనకు లేదా ప్రకటనయందలి యేదో ఒకమరతుకు వ్యాఖ్యానము చేయుటకు అత్యధికమగు తమ సంఖ్యాబలముకంటె అన్యమగు పద్ధతి కాంగ్రెసువారి ప్రకటనలో మరేమికలదు? ఈ రాజ్యాంగ నిర్మాణసంస్థ సర్వాధికారములుగల సంస్థయని వారు భావించెదరని, వెలుపలివారు అడ్డుతగులుటకు కేంతమాత్రము సహింపరని స్పష్టముగనున్నది. ఈ రాజ్యాంగ నిర్మాణసంస్థ యెట్లు పనిచేయను అనునది ప్రస్తుత సమస్య. ఈ పని నిర్వర్తించుటలో సహజముగాకల కొన్ని హద్దులకు లోబడి తాము దానిని నిర్వర్తించెదరని వారు స్పష్టముచేయుచున్నారు. సర్వాధికారముగల ప్రజాప్రతినిధి పరిషత్తు తొలగింపజాలని హద్దులు మే 16 తేదీ ప్రకటనలో నేమున్నవి? ఈ సంస్థ అసంగతమైనట్టి, చెల్లనట్టి, సంస్థ అధికారమునకు మించునట్టి నిర్ణయములు చేసినయెడల దానినాపుటకు యేర్పాటేమి కలదు? ప్రజాప్రతినిధి పరిషత్తులో తమకుగల ఆత్యధిక సంఖ్యాబలము మినహా మరే యేర్పాటు లేదుగదా! అని జిన్నాగారనిరి.

హైదరాబాదు సంస్కరణలు

(1-వ పేజి తరువాయి)

న్నది. పెద్దని చిన్నవి అన్నీ కలిసి కొన్ని వందల సంస్థానములుండుటచేత అన్నిటిని ఒకే విధముగా చూడవీలులేదు. ఫెడరేషనులోగాని, యూనియనులోగాని చేరగలవి పెద్ద సంస్థానములు మాత్రమే. తక్కినవి యూనిట్లుగా ఏర్పడవలెను. లేదా రాష్ట్రములవంటి యూనిట్లలో లీనమైపోవలెను. అని పండితుడనెను.

మరియొక పెద్ద సంస్థానమగు కాశ్మీరులో యిప్పుడు ప్రజలకును ప్రభుత్వమునకును పోరాటము జరుగుచున్నదని తీవ్రనిర్బంధ విధానముచే ప్రజోద్యమము నడించి వేయ కాశ్మీరు ప్రభుత్వము వారు ప్రయత్నించుచుండిరని పండితుడనెను.

కొచ్చిన్ మహారాజు యిటీవల గావించిన ప్రకటన విషయమై నెహ్రూగారు ప్రస్తావించి యిట్లనిరి "దక్షిణాపథమునందలి ఒక ముఖ్య సంస్థానాధిపతి యిటీవల ఒక ప్రకటన గావించియున్నాడు. నిరంకుశ పరిపాలన విషయమునను సంస్థానాధిపతుల అధికారముల విషయమునను గావింపబడిన అనేక ఉద్ఘాట నలయనంతరము ఆ ప్రకటన చదువుట కెంతయు యింపుగానున్నది. కొచ్చినులో బాధ్యతాయుత ప్రభుత్వమేర్పరుచు లక్ష్యమును కొచ్చిన్ మహారాజు అంగీకరించియున్నాడు. త్వరలో ఆయన దానిని అమలుచేయునని ఆశించుచున్నాను. భారత సంస్థానముల వంటి పద్ధతి ప్రపంచములో మరెచ్చటను లేదు. ఇప్పుడుగూడ వారు ఇండియా ప్రభుత్వ పొలిటికల్ డిపార్టుమెంటుపై విస్తారముగా ఆధారపడియున్నారు. భారతదేశమునుండి బ్రిటిష్‌వారి అధికారము తొలగగానే ఈ పద్ధతికి అధారమే లేకుండా పోవును. తమ భవిష్యత్తును నిర్ణయించుకొను అధికారము సంస్థానప్రజలకు తప్పక సంక్రమించును. భారత యూనియనుకు లోబడి తమకు సంపూర్ణ ప్రజాసత్తాక ప్రభుత్వము వుండవలెనని సంస్థానప్రజా సంస్థ యిదివరకే స్పష్టముచేసి యున్నది. సంస్థానములలోను, రాష్ట్రములలోను ప్రజలకు స్వేచ్ఛ సమానముగా నుండవలెనను విషయముగూడ స్పష్టమే. భారత యూనియనులో చేరుభాగము లన్నిటికి ప్రాథమిక హక్కులు సమానముగా నుండును. అంతరిక పరిపాలనమునకు గల యేర్పాట్లలో స్వల్పభేదము లుండవచ్చును. కాని పరిపాలనా ప్రమాణములు, వ్యక్తి స్వాతంత్ర్యములు అన్నిచోట్ల ఒక్కటిగా నుండవలెను ధారణి ప్రజలలో తప్పక ప్రబలును. సంస్థానాధిపతులు నామమాత్రపు రాజులుగా నుండవచ్చును గాని ప్రజలకు సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వము వుండవలెనని కాంగ్రెసువారు, సంస్థాన ప్రజాప్రతినిధివారు చెప్పియున్నారు. అనగా సర్వాధికారము ప్రజల హస్తగతమై యుండవలెను. సంస్థానరాజ్యాంగ విధానమును, పరిపాలనా స్వరూపమును నిశ్చయించుకొనవలసినవారు తత్ సంస్థాన ప్రజలుగా నుండవలెనే. ముందు సమావేశపరుప సంకల్పించుచున్న ప్రజాప్రతినిధి పరిషత్తులో సంస్థాన ప్రతినిధులు పాలకులచే నియోజింపబడినవారు గాక ప్రజలచే ఎన్నుకొనబడినవారుగా నుండవలెను' అని నెహ్రూ పండితుడు చెప్పెను.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష,కార్యదర్శులు

10 వ తేదీ ఎన్నికల ఫలితాలు

వివిధజిల్లా కాంగ్రెస్ కమిటీల కొత్త కార్యవర్గ ఎన్నికలు చాలాచోట్ల 10 వ తేదీ జరిగాయి. అధ్యక్ష, కార్యదర్శ, కార్యవర్గం ఎన్నుకోబడెను. స్థూలంగా జిల్లాలవారీగా దిగువ ప్రచురిస్తున్నాం.

ఎన్నిక వివరాలు రేపటి పత్రికలో ప్రకటింపబడును.

చిత్తూరు
సి. రామిరెడ్డిగారు (అధ్యక్షులు)
డి. మునిరత్నంనాయుడు (కార్యదర్శి)

బళ్లారి
డా॥ లక్ష్మణన్ (అధ్యక్షులు)
హెచ్. సత్యనారాయణరావు (కార్యదర్శి)

తూ. కృష్ణా
మాగంటి అంకినీడు (అధ్యక్షుడు)
తమ్మా నాగిరెడ్డి (కార్యదర్శి)

కర్నూలు
జి. రామిరెడ్డి (అధ్యక్షులు)
కె. అంకిరెడ్డి (కార్యదర్శి)

కడప
పి. బసిరెడ్డి (అధ్యక్షులు)
పి. పార్థసారథి (కార్యదర్శి)

గుంటూరు
పాతూరి సుబ్బయ్య (అధ్యక్షులు)
బాచిన సుబ్బారావు (కార్యదర్శి)

నెల్లూరు
బి. గోపాలరెడ్డి (అధ్యక్షుడు)
కె. యల్. నారాయణరావు (కార్యదర్శి)

తూ. గోదావరి
పెన్మెత్స సత్యనారాయణరాజు (అధ్యక్షుడు)
నరికొండ వెంకట్రామారావు (ప్రధానకార్యదర్శి)

అనంతపురం
కల్లూరి సుబ్బారావు (అధ్యక్షులు)

ప. కృష్ణా
కాని వెంకటరత్నం (అధ్యక్షుడు)

ప. గోదావరి

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షునిగ తణుకులో జరిగిన సభయందు శ్రీ యం. బాపినీడు గారు కొమ్మిరెడ్డి సూర్యనారాయణగారికన్న 14 ఓట్లు ఎక్కువ వచ్చినందున యెన్నుకొనబడినట్లు తెలియుచున్నది.

నడింపల్లి తిరుపతిరాజు (కార్యదర్శి)

భారతసమస్య

బ్రిటిష్ కార్మికపక్షవైఖరి

మద్రాసు, ఆగస్టు 12: "మీరిటీషులయీ దేశమునకు వచ్చినపుడు మీదేశము పట్ల యిక్కడివారికున్న బలమైన సదభిప్రాయమున్నూ, సంపూర్ణస్వాతంత్ర్యమివ్వడానికి శాయశక్తుల ప్రయత్నించాలని లేబరు ప్రభుత్వంవారికున్న దృఢత్వమున్నూ చూచియే యున్నారు.

దీర్ఘకాల పరిమితపథకం వీలయినన్నిపక్షాలవారి అంగీకారము పొందిన పిదప వచ్చేకొలదిమాసాలలో అధికారము హస్తగతంచేయడానికి అవసర తాత్కాలికవిధానము సునిశితంగానూ ప్రయోజనకరంగానూ ఉండడానికి ప్రయత్నాలు జరుప వీలవుతుంది." అని బ్రిటిష్‌పార్లమెంటరీ లేబరుపార్టీ కార్యదర్శియైన కెరోల్ జాన్సన్‌గారు ఇటీవల ఇంగ్లాండు పర్యటనం చేసివచ్చిన రంగాగారికి ఉత్తరం వ్రాశారు. అ. ప్రె.

మోకాళ్లు కీళ్లవాతముతో బంధించిపోయినవి

అమె పదేండ్లు బాధపడెను

అపుడు కృష్ణన్ ఆమెను కాపాడింది

"పది సంవత్సరాలు" ఆమె వ్రాస్తున్నది. "నేను కీళ్లవాతముతో అమితముగా బాధపడ్డాను. మందులకోసము యెంతో ధనము ఖర్చుచేశాను. కృష్ణన్ సాల్ట్సు గురించి అనేకసార్లు విన్నాను. అదీ గూడ వాడి చూద్దామని బుద్ధిపుట్టింది. ఈలోగా నా మోకాళ్లు సిమెంటుతో బిగించిన మాదిరి బంధించిపోయినవి.

"తరువాత, ఒక కృష్ణన్ సీసా కొని, ప్రతిరోజు వుదయము ఒక టీ స్పూనంత తీసుకోవడం మొదలు పెట్టాను. ఆసీసాఅయిన తరువాత 'ఇదివరకు వాడిన మందులకంటె యిది యేమాత్రము మెరుగుకాదని' చెప్పాను. నా భర్త యింకోటి వాడమని సలహా యిచ్చాడు. అది అయిపోయ్యేసరికి మోకాళ్ల పట్టు సడిలింది. వంగి సులభముగా లేవగలిగాను. దీనికి నాకే యెంతో ఆశ్చర్యము వేసింది. తరువాత యింకో సీసా వాడాను. ఇపుడు మనిషినంతా మారిపోయినాను. మొన్న నాలుగుమైళ్లు నడిచాను గూడా"—(శ్రీమతి) ఇ. ఏ.

ఈ విధముగా బాధపడేవారికి దీనికన్న వేరే రుజువు యేం కావాలి? ప్రతివాళ్లు కృష్ణన్ ఒక సారి వాడి చూడటం మంచిది. కీళ్లవాతముతో బాధపడేవాళ్లు ప్రతిరోజు వుదయము గ్లాసెడు వేడినీళ్లలో అరచంచా మొదలు ఒకచంచావరకు కృష్ణన్ వేసికొని త్రాగితే చాలును.

కృష్ణన్ సాల్ట్సు కెమిస్టు లందరివద్దను, స్టోరులలోను దొరకును.

లివర్‌జెన్

సమపాళ్లలోలేని ఆహారపు ప్రతిఫలము

విశేషించి బుద్ధిబలాన్నుపయోగించి కష్టించే మేధావంతులు, బాలనిద్రైపరిశ్రమవల్లా, అలవాటుగా తీసుకుంటూ వుండే ఆహారంవల్లా, నిత్యమలబద్ధకంతో బాధపడుతూ వుంటారు. అట్టివారికి "లివర్జెన్", అధికంగా శాకాహారములు గుణవరచును. S. T. L.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమర్దులు, సెగ, నవాయి వ్యాధులు, గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

తలనొప్పి, జలుబు, దగ్గు, వెన్నుపోటు అజీర్తికి.

అమర్‌చంద్ మోహన్‌చంద్
కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు,
మదరాసు 3.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుబీచిరోడ్. మదరాసు.
లోకల్ ఆఫీసులు:
యెస్ప్లనేడ్. ట్రిప్లికేన్. మైలాపూరు. యెగ్మూరు. త్యాగరాయనగర్. మౌంటురోడ్డు. వరకువాకం.

బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు వడ్డీఆదాయము కలవు. డిపాజిట్లు చేసి, చందా చేయబడిన

మూలధనము	రు.	68,71,800
చెల్లించినమూలధనము	..	48,90,215
రిజర్వుఫండు	..	50,00,000
30-6-46 తేదీకి డిపాజిట్లు		17 కోట్లుపైగా

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు యే ఆఫీసుకైన వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్.
కార్యదర్శి.

N.B. 101

ఉచితము

ఒక సాధువువల్ల యివ్వబడిన "బ్లాక్ క్రెడ్" సల్లదారము ధరించినట్లయితే కోరికలన్నీ (ప్రేమ, వివాహము, వుద్యోగము వగైరా) నెరవేరును. నేడే వ్రాయుడు.

2b (2-69)

M/S Garg Jotish Ashram.
Beat No. 39, LAHORE.

IODISOL అయోడిసాల్
(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచన సాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటిశొప్పి, తామర, పరుపులు, చిడుము మున్నగువాటి మూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. అందరు కెమిస్టులవద్దను, జనరల్ మర్చంటు స్టోరులలోను దొరకును. బాబులు యింగ్లీషులో వ్రాయుడు.

తయారుచేయువారు: వెల సీసా ఒకటికి రు. 2/-

శేలంలోని అఖిలభారత స్వదేశీ ప్రదర్శనమునందు నెం. 32 "సైబాల్" స్టాలును ఒకసారి సందర్శించుడు.

THE SOUTH INDIAN MFG., CO., MADURA

పురోగమించుచున్న.....

ఆర్యన్ ఛాంపియన్ ఇన్సురెన్సు కం॥ లి॥

హెడ్డాఫీసు: 7/10, ఎల్‌ఫిన్‌స్టన్ సర్కిల్, ఫోర్టు, బొంబాయిలోనే భీమాచేయ నిశ్చయించండి. మీ అవసరాల నన్నిటిని తీర్చుటకు తగిన ఆకర్షణీయమైన భీమా స్కీములు కలిగి, దినదినాభివృద్ధి నందుచున్న జీవిత భీమా కంపెనీ.

చైర్మన్: సేట్ భోగిలాల్ హెచ్. పటేల్.

కంపెనీయొక్క పునర్నిర్మాణ పథకము ననుసరించి నిజముగా సమర్థులైన యువకులకు భీమాశాఖలో అభ్యుదయకరమగు జీవితము నిర్మించుకొనుటకు మంచి అవకాశముల నిచ్చెదము. వివరములకు హెడ్డాఫీసుకు వ్రాయుడు, లేదా మద్రాసు రాజధానికి చీఫ్ ఏజంటు ఆర్. బాలునాయుడుగారు, సింగనల్లూరు, కోయంబత్తూరు అని వ్రాయుడు.

శ్రీ డి. యం. కుంతా, బి. ఏ. మేనేజరు. | శ్రీ జి. ఎల్. దేశాయి, బి. ఏ. జనరల్ మేనేజరు.

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు వచ్చే సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమున కంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోఒక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభముపుట్టుండికి రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరిన తేదీ లగాయతూ వచ్చే సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షచేయవలసినే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ. ఇది తప్పని ఋజువుచేస్తే ఇచ్చినకిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City.

లిప్టన్ ఉత్సాహులు: I



◀వ్యాపారస్తుడు▶

పగలు నాలానేపు ఆఫీసులో ఉండి దాని సమావేశాలకు హాజరు కావటం, ఉత్తరాలు వ్రాయటం, టెలిఫోనులో మాట్లాడటం చాలా శ్రమ. ఏమి అదృష్టం! పదకొండు గంటలకు, నాలుగు గంటలకు టీ—హిమాలయన్ బ్లెండ్—లోపలికి వచ్చేటప్పటికి ఆ శ్రమలన్నీ ఎగిరిపోతవి. ఒకటి, రెండు కప్పులు తాగిన తర్వాత, నేను వ్యవహారకార్యాలను క్రొత్త శక్తితో నిర్వహించగలనని గ్రహించినాను. నేను మా యింటిలోను, ఆఫీసులోను ఎప్పుడూ లిప్టన్ వారి హిమాలయన్ బ్లెండే వాడవలసిందని పట్టుపడతాను. అది ఎంత మేలు రకముదో మీరు ఆలోచించి నట్లయితే, ఈ వ్యాపారం మీద పెట్టుబడి పెట్టడం అత్యుత్తమం.

లిప్టన్స్



హిమాలయన్ బ్లెండ్
కోరిన డార్జిలింగ్ టీ

LTK-97-TG



ప్రతి అవసరమునకు తగిన డిజైనులోను సైజులోను దొరకును

కిర్లాస్కర్ బ్రదర్స్, లిమిటెడ్.,
కిర్లాస్కర్ వాడి.

ఇండియా ప్రభుత్వం వారి

$3\frac{1}{2}$ పర్సెంటు

నాన్ టర్మినబుల్ లోనుల మార్పు

1946 సంవత్సరం ఆగస్టు **15**-వ తేదీ నుంచి
1946 సంవత్సరం సెప్టెంబరు **16**-వ తేదీ వరకు

(రెండు రోజులతో సహా)

(1) $3\frac{1}{2}$ పర్సెంటు. 1842-43 తాటూకు లోను
(2) $3\frac{1}{2}$ పర్సెంటు. 1854-55 తాటూకు లోను
(3) $3\frac{1}{2}$ పర్సెంటు. 1865 తాటూకు లోను
(4) $3\frac{1}{2}$ పర్సెంటు. 1879 తాటూకు లోను
(5) $3\frac{1}{2}$ పర్సెంటు. 1900-1 తాటూకు లోను

కలవారు

(1946 సంవత్సరం మే నెల 24-వ తేదీ నాటి నెం. డి/4766-బి/46 గవర్నమెంటువారి ప్రకటన ప్రకారం విడుదల నిమిత్తం ప్రకటించబడినది.)

సామాన్యమూల్యం గల లేవు లోను పత్రాలను ఈ క్రింద ఉదహరించిన రీతులలో తనకు ఇష్టమైన రీతిగా మార్చుకొనవచ్చును:

(1) 3 పర్సెంటు. 1946 సంవత్సరపు మార్పు లోను—
100 రూపాయలకు (నామకః) ఇష్యూ విలువ రు 100/-
లేక
(2) 1976 సంవత్సరపు $2\frac{3}{4}$ పర్సెంటు లోను
రు 100 లకు (నామకః) ఇష్యూ విలువ రు 99 లు.

1946 సంవత్సరపు 3% కన్వర్షన్ లోను 1986 సంవత్సరం సెప్టెంబరు 16-వ తేదీ లోపల నిడుదల చేయబడదు; పెట్టుబడిదారుడు నూటికి 3 రూ. ల వడ్డీ చొప్పున నలభై సంవత్సరాలకు హామీకలదు.

దరఖాస్తులు: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలోను, ఇతరచోట్ల ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, అన్ని గవర్నమెంటు ట్రెజరీలలోను తీసుకొనబడును.

పూర్తి వివరాలకు ఈ ఆఫీసులకు, బ్రాంచీలకు, లేక ట్రెజరీలకు వ్రాయుడు.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ ఫైనాన్స్ డిపార్టుమెంటువారి ప్రకటన AC-78

కార్పొరేషను కుప్పపనివారి సమ్మె

మదరాసు, ఆగస్టు 13: మదరాసు కార్పొరేషను కుప్పపనివారి సమ్మెకట్టు నేటినుండి ప్రారంభమయినది. నిన్నరాత్రి పనివారు సభలుచేసి సమ్మె చేయ నిశ్చయించి, జయధ్వానములు వేయుచు ఊరేగుచు పోయిరి. నేడుదయం చాల డివిజనులందు పనివారు మరుగునొడ్లను, వీధులను ఊడ్చుటకు రాలేదు. కొందరు పనిచేయుదురని కమిషనరుగారు. స్థానిక శాఖమంత్రిగారికి తెలిపియుండిరి. కాని వారును చేసినట్లులేదు. వివాదాంశములగూర్చి వి. భాష్యం అయ్యంగారు హరిజనోద్యమ నాయకులు, పింఛను గైకొన్న జిల్లాజడ్జిని నియమించుటకు మంత్రిగారు సూచింప కార్మికసంఘ నాయకు లంగీకరించలేదు. జీతాలు ఎక్కువచేయమని బొంబాయిలో మాదిరి సౌకర్యాలు యిమ్మని పనివారు కోరుచున్నారు.

మదరాసు, ఆగస్టు 13. నేడు ప్రారంభమయిన కుప్పపనివారి సమ్మెగురించి కార్పొరేషను కమిషనరు యిట్లుప్రకటించిరి.

కుప్పపనివారిలో చాలమంది నేడు పని చేసిరి. కమ్యూనిస్టు కార్మికసంఘంవారు బెదిరించి వారించకుంటే యింకను చాలమంది పనిచేసియుందురు. 88 కుప్పలారీలు పోలీసు బందోబస్తుతో బయటకు పోయినవి. పంపింగు స్టేషనులపై సమ్మెదారులు రాళ్లు రువ్వుచున్నా పని చేసినవి. సాయుధ రిజర్వుపోలీసులు కాపలా యుంచబడిరి. పోలీసువారి సహాయం సంతృప్తికరంగా నుంది. పనిచేసుకునే పనివారికి తగినరక్షణ యొసంగబడుచున్నది. కాని కేవలం పోలీసు వారిపైనే అంత బాధ్యతాపడేసి ప్రజలు సహాయం చేయకపోతే దుండగీండ్రను అణచుట కష్టం. కనుక సమ్మెదారులు దౌర్జన్యానికి గడంగినపుడు ప్రజలు వారించాలి.

యుద్ధానికి పూర్వం ధరలకు బియ్యం, చోళ్లు యిప్పించే యేర్పాటు చేస్తామని చెప్పినా కార్మికసంఘంవారు తృప్తిపడక, యితర కోర్కెలన్నింటితో బాటు యిది కూడా చేయాలన్నారు. అందుచే సమ్మెకు కారణం కార్మికసంఘమో కార్పొరేషను అధికారులో స్పష్టంగా తెలియగలదు. మంచి పోలీసు యేర్పాటులతోను ప్రజల సహాయంతోను నగర పారిశుధ్యకార్యం బాగుగ నెరవేరగలదు."

కార్పొరేషను కుప్పపనివారు 3000 మందిలో 600 మాత్రం నేడు పనిచేసిరని తెలియుచున్నది. అన్నాపిళ్లై వీధియందు కుప్పలారీలు బయలుదేరుచుండగ సమ్మెదారులు అడ్డంగా పరుండిరి. పోలీసులు లాఠీఛార్జిచేసి వాకిని తొలగించవలసి వచ్చెను. ఒకగంటవరకు లారీలు పోలేదు. కమిషనరు అక్కడకువచ్చిరి. ఒకొక్క డివిజనులో తాత్కాలికంగా నియమింపబడిన 20 మంది పనిచేస్తున్నారు. వారికి పోలీసు కాపలాయిచ్చి, భోజనంకూడా కార్పొరేషను అధికారులు ఏర్పాటుచేసిరి. ప్రతిదినం బోనసు యిస్తున్నారు. 17నుండి 28 డివిజనులలోను, ఆస్పత్రులలోను నేడు కుప్పఊడ్చేపని మామూలుగా జరిగినట్లు తెలియుచున్నవి.

పెరియమెట్టులో కుప్పలారీపై రాళ్లు రువ్వుటచే నల్గురు గాయపడి ఆస్పత్రిలో చికిత్సనొందిరి.

ట్రిప్లికేనులో సమ్మెదారులు యిద్దరు, యితరులను అడ్డగించినందున వారిపై కేసు చేయబడెను.

నేడు మంత్రివర్గం సమావేశమయియుండగా, కుప్పపనివారు సమ్మెదారులు కోటనెలుపలకు మూడుసార్లు గుంపుగవచ్చిరి. పోలీసులు లోనికిరాకుండ అడ్డిరి. వారి ప్రతినిధులనుమాత్రం లోనికి రానిచ్చిరి.

స్థానికశాఖమంత్రి డానియలు తామసుగారు, నేడు కార్పొరేషను కమిషనరుతో దీనిగూర్చి సంప్రదించిరి. పరిస్థితులు వశంతప్పలేదని, ప్రజలు సమ్మె కొనసాగకుండా తోడ్పడవలెనని ప్రకటించిరి. హార్బరు కుప్పపనివారు కమ్యూనిస్టువర్గం చేతిలో పడనందున పనిచేస్తున్నారు. సమ్మెలో చేరలేదు. ప్రజల కర్తవ్యంగూర్చి తెల్పు కరపత్రములు పంచిపెట్టబడుచున్న పని మంత్రిగారు తెలిపిరి.

మ్యునిసిపల్ అధికార ప్రయత్నాలు

ఏలూరు, ఆగస్టు 11: ఏలూరులో సమ్మె సాగుచూనేవుంది. బయటనుండి తెప్పించిన కొంతమంది పాకీపనివాండ్ర సాయమున మ్యునిసిపలధికారులు పట్టణపరిశుభ్రతకై పాటుపడుచున్నారు.

పాకీవారి కోరికలన్నిటినీ మ్యునిసిపాలిటీవారంగీకరించినా 250 మంది 9 తేదీ నుంచీ సమ్మె నారంభించారు.

వీరితో సానుభూతిచూపుచూ నారమిల్లుల కార్మికులూ, అచ్చాఫీసుల కార్మికులు వీరితో కలిసి ఊరేగింపు ప్రదర్శనాలు చేశారు. ప్రజలు రోడ్డు మొదలైన జాగాలను పరిశుభ్రంగా వుంచాలని మ్యునిసిపలధికారులు హెచ్చరించారు.

నెహ్రూ కారుక్రిందపడి బాలుని మరణం

పండితుని విచారం

వర్ధాగంజ్, ఆగస్టు 10: ఈ నాడు పండిత జవాహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో మహా విషాదమనస్కుడయి కూర్చున్నాడు. ఆయన నాగపూరునుంచి రోడ్డుమీదవస్తూ ఉండగా ఘోరవిపత్తు సంభవించింది. నర్మదానదికి వరదలు వచ్చినందువల్ల త్రిపురినుంచి వెనకకు జబ్బల్‌పూరు రావలసివచ్చింది. యావద్భారతదేశములో మందగమనానికి పేరుపడ్డ లైలుబండిని ఆ జబ్బల్ పూరులో ఎక్కి వర్ధాగంజ్ చేరవలెనని కొన్నాడు. నాగపూరు చేరేసరికి ఆరుగంటలు ఆలస్యమయినట్లు ఆయనకు తెలిసింది. సకాలానికి వర్ధాచేరవలెననే ఉద్దేశముతో అక్కడ నుంచి వర్ధాకు రోడ్డుమీద ప్రయాణము అయినాడు.

రస్తామీద ముగ్గురు బాటసారులు నడుస్తున్నారు. నెహ్రూ పండితుని కారు అత్యంత వేగముతో వెనకనుంచి వస్తూ ఉండె. కారునుచూచి బాటసారులలో తండ్రి కుడివైపుకు తప్పుకొన్నాడు. తల్లి ఎడమవైపుకు తప్పుకొన్నది. పిల్లవాడు తండ్రివైపుపరుగెత్తబోయి తల్లి ఎడమవైపుకు తప్పుకొన్నందువల్ల తల్లివైపు పోవలెననుకొని రస్తాకు అడ్డముగా పరుగెత్తపోయినాడు. ఇంతలో నెహ్రూపండితుని కారు వచ్చి ఆ పిల్లవాణ్ణి గుద్దివేసింది. ఆపిల్లవాడు చక్రాల అడుగునుంచి అక్కడ ఉన్న రాతిబండమీద ఎగిరిపడ్డాడు. తలపగిలిపోయింది. వెంటనే ఆపిల్లవాడు మరణించినాడు.

ఆ శవాన్ని వేసుకొని నెహ్రూ పండితుడు వర్ధాచేరినాడు. ఆ కారు నడిపిన వారు ఎవరు అయినప్పటికిన్నీ లాప్రకారము జరిగించవలన చర్య జరిగించవలసిందని పోలీసువారితో చెప్పినాడు.

నెహ్రూపండితుడు కారు నడపడములో అత్యంతనిపుణుడు. అనేక వేలమయిళ్లు ఆయనకారులో ప్రయాణము చేసినాడు. ఇటువంటి ఘోరప్రమాదము ఆయనకు కారులో ప్రాప్తించడానికి ఇదే ప్రథమ పర్యాయము.

గుంటూరు

మ్యునిసిపలు కమిషనరుగారికి పరిష్కర్తను ఏర్పరచినా మని ఆరోగ్యశాఖాకార్యదర్శి వ్రాయుటచే పాకీవాండ్రు పనులలోనికి రావలెనని కోరడమైనది.

సి. వి. కె. రావు సూచన

యూనియనువారు సక్రమంగా సమ్మె విషయమై నెలరోజుల నోటీసిచ్చినా యిన్నాళ్లూ ప్రభుత్వ ముపేక్షించి యిప్పుడు పరిష్కర్త నేర్పరిచామనడము జాప చేయడానికి యెత్తులేగాని వేరుకాదు. పనివారల కోరికలు వెంటనే నెరవేర్చాలంటూ ఆంధ్రరాష్ట్రప్రెసిడెంటు యూనియను కాన్సిలు అధ్యక్షుడైన సి. వి. కె. రావుగారు ప్రకటించారు.

మచిలీపట్నం

ఇక్కడి సమ్మె సందర్భంలో కొలది మంది ఏనాదివారుమాత్రం పనులు చేస్తున్నారు. కమ్యూనిస్టులు, 50 మంది ఏనాది కుటుంబాలను అధికారులు వాళ్ల నుపయోగిస్తారేమోనని 11 తేదీ రాత్రి వాళ్లను వేరే తీసుకపోయారు. వీరికి కమ్యూనిస్టులే భోజనసదుపాయాలు కలగచేస్తున్నారు. పోలీసుబందోబస్తుక్రింద వీధులను క్రిస్టియను వాలంటీర్లూడుస్తున్నారు.

అనకాపల్లి

ప్రభుత్వంవారి రేట్లప్రకారం పూర్తి జీతాలూ, అలవెన్సులూ యిక్కడివారు పాకీవారి కిస్తున్నా వారు సమ్మె నారంభించుటచే మ్యునిసిపలువారితో సహకరించడానికి స్థానికకాంగ్రెసువారొక ఆరోగ్యరక్షణ కమిటీని నెలకొల్పారు. నిన్నటిదినమున గాంధీయాశ్రమంనుంచి ఒక పెద్ద ఊరేగింపు ప్రదర్శనం బయల్దేరింది. అందులో బహుమంది పౌరులూ, విద్యార్థులూ, వర్తకులూ, స్త్రీలూ పాల్గొని వీధులనూ మురికి కాల్వలనూ బాసుచేశారు. ప్రచారకులంతా వర్గాలుగా ఏర్పాటై దొడ్లనూ వీధులు మొదలయినవాటినీ ఊడ్చుటకు పూనుకొని ఇండ్లవారికి సమ్మె సమయంలో ఎట్లా ఉండవలసిందీ బోధ పరిచారు. ఇంతవరకెప్పుడూ అనకాపల్లి పట్టణ మింత శుభ్రంగా లేనట్లు తెలుస్తుంది.

నెల్లూరు

ఇక్కడ సమ్మెసాగుతూనేవుంది. సమ్మెదారులకు కమ్యూనిస్టులు సాయమౌతున్నారు. ఊరేగింపుల నేర్పాటుచేస్తున్నారు

మ్యునిసిపాలిటీవారు బయటనుంచి పనివాండ్రను తెప్పించి శుభ్రతకై తంటాలు పడుతున్నారు. పోలీసు బందోబస్తుతో మూలపేటలో 1500 ఇండ్లవద్ద ఊడ్చుట జరిగింది. ముస్లిములుండే చోట్లలో వారే శుభ్రతకు సహకరిస్తున్నారు. ఆరోగ్యశాఖవారితో కమిషనరుగారు సహకరించాలిసని కోరుతున్నారు. స్వ. వి. లు.

విచ్చుకత్తుల నొరల దూర్చిన సిఖ్కులు

తమభక్తి తాత్పర్యములు కాంగ్రెసుకేననిబాసచేసినారు

(మా ప్రత్యేక విలేఖరి)

వర్ధా, ఆగస్టు 10: కాంగ్రెసు కార్యసంఘమువద్దకు రాయబారులుగా వచ్చిన సిఖ్కులు సమావేశానంతరము విచ్చుకత్తుల నొరలదూర్చి ప్రసన్నవదనములతో ప్రత్యక్షమైనారు. దానికి కారణము-వారి కార్యము నెగ్గినది. ఇంతకాలమును బ్రిటిషువారికే తమభక్తి తాత్పర్యముల నంకితము చేసినామనియు, ఇక బ్రిటను తప్పుకొని తమస్థానమున కాంగ్రెసును ప్రతిష్ఠింపచేయుటవల్ల, తమభక్తి తాత్పర్యముల కాంగ్రెసుకే అర్పించుచున్నామనియు సిఖ్కులు స్పష్టముచేసినారు. కాంగ్రెసు తమ అండనిలచినదికాన కాంగ్రెసు అండను తాము నిలచెదమనుచున్నారు.

అఖిలభారతసమాఖ్యలో ముస్లింలకెట్టి స్థానము ప్రాప్తించుచున్నదో వాయవ్య భారతదేశమున తమ కట్టి హక్కులే, సౌకర్యములే రావలెనని సిఖ్కుల గట్టిపట్టయి ఉన్నది.

రాజ్యాంగపరిషత్ బహిష్కారమును కాంగ్రెస్‌పై క్రోధకారణముగా నెంచుకొనరాదని సిఖ్కులు కాంగ్రెసుకు వాగ్దానము చేసిరట. రాజ్యాంగ పరిషత్తులోని మైనారిటీ రక్షకసంఘమువారు సిఖ్కుల సహేతుకమైన కోర్కెల మన్నించి, తప్పక తగిన రక్షణల నివ్వగలరని కార్యసంఘమువారు హామీ నిచ్చిరని తెలియుచున్నది.

సర్దార్ ప్రతాప్‌సింగ్ ప్రకటన

వర్ధా, ఆగస్టు 10: సిఖ్కుల విషయమై కాంగ్రెసు కార్యవర్గంలో కావించిన తీర్మానమును గురించి కార్యవర్గ సభ్యుడైన సర్దార్ ప్రతాపసింగ్ ఇలా వ్యాఖ్యానించాడు:—"నా సిఖ్కుసోదరులకు ఈతీర్మానము సంతృప్తికలిగించగలదని అనుకుంటున్నాను. సిఖ్కులకు అన్యాయము జరిగిన విషయమును కాంగ్రెసు గుర్తించినది. పంజాబులో సిఖ్కుల న్యాయసమ్మతమైన హక్కులను రక్షించగలందులకున్నూ వారి కష్టనిష్ఠురములను తీర్చుటకున్నూ శాయశక్తులా తోడ్పడుతామని, సిఖ్కురాయబారులు కోరిన ప్రకారం కార్యవర్గము హామీ ఇచ్చింది. కాబట్టి సిఖ్కులు ఇప్పుడు పునరాలోచనచేసి రాజ్యాంగపరిషత్తులో పాల్గొన నంగీకరించగలరని ఆశిస్తున్నాను. సిఖ్కులు పరిషత్తులో ప్రవేశించి తమ హక్కుల రక్షణకై పోరాడవలయును. కాంగ్రెసు సిఖ్కులకు తప్పకుండా అండ ఇస్తుంది. ఇందులో నాకు అనుమానం లేదు.

సంస్థానాలు ముఠాలు అవుతవి

న్యూఢిల్లీ, ఆగస్టు 10: బ్రిటిషువారి పథకము కొనసాగేట్లయితే భారతదేశ యూనియన్ తామున్నూ సంపూర్ణముగా పాల్గొనవలెననే ఉద్దేశముతో స్వదేశ సంస్థానాలవారున్నూ కొన్ని పద్ధతులను ఆలోచిస్తున్నారు. చిన్న చిన్న స్వదేశ సంస్థానాలు అన్నీ ఏకమయి పన్నెండు కాకపోతే పదమూడు ముఠాలుగా ఏర్పడవలచుకొన్నారు. ఈ ముఠాలు బ్రిటిషు భారతదేశ రాష్ట్రం అంతవిగా జనాభా విషయమునూ పరిమాణములోనూ ఇంకా ఇతర ఆర్థిక పారిశ్రామికాంశాలలోనూ ఉంటవి. అయితే ఈ ముఠాల పథకము యింకా నిశ్చయము కాలేదు. అయితే పశ్చిమభారతదేశములో ఉన్న సంస్థానాలన్నీ ఒక ముఠాకావచ్చును. ఉత్తర హిందూస్థానపు సంస్థానాలు అన్నీ, ఒక ముఠాగానూ ఇంకా ఇదేవిధముగా తక్కినసంస్థానాలూ లున్నూ ముఠాలుగా ఏర్పడవచ్చును. ముఠాలుగా ఏర్పడడానికి అన్నిసంస్థానాలు అంగీకరిస్తవా; అట్లా ముఠాలుకావడానికి అంగీకరించేట్లయితే ఏ మరతులతో, ఏ పద్ధతులతో అంగీకరిస్తవి; ఈ ముఠాలప్రభుత్వము ఉత్తరత్రా భారతదేశ యూనియన్‌లో ఏరూపాన ఉంటుంది; సంస్థానాలలో ప్రభుత్వము ఏరూపాన ఉంటుంది అనేవి ప్రధానమయిన సమస్యలు. న్యూఢిల్లీలో సంస్థానాధీశుల సంఘమువారు బ్రిటిష్‌వారి పథకము బ్రిటిష్ భారతదేశములో జయప్రదము అయ్యేట్లయితే బ్రిటిషుపథకము ప్రకారము భారతదేశ యూనియన్‌లో సంస్థానాలు చేరడానికి ప్రయత్నము చేస్తవని అంటున్నారు. భారతదేశానికిన్నీ, బ్రిటిష్‌వారికిన్నీ సంధిపత్రము పూర్తిఅయ్యేలోపల సంస్థానాలు ముఠాలుగా ఏర్పడడమున్నూ పూర్తిఅయిపోతుంది అని అంటున్నారు. బ్రిటిష్‌భారతదేశ రాజ్యాంగ పద్ధతితో తుల్యముగాలేని సంస్థానాలలో రాజ్యాంగ నిర్వహణములోనూ, రాజ్యాంగవిధానములోనూ అవసరమైన సంస్కరణలు చేయడము అవుసరమనికూడా సంస్థానాధీశులసంఘమువారు చెప్పుకొన్నారు.

నేదతీర్చు సిగరెటు

ప్యాసింగ్ షో సిగరెట్లు నేదదీర్చు గుణమునకు ప్రసిద్ధిగాంచినవి.

అవి ఎక్కువ ఆరోగ్యపరిస్థితులలో, శ్రేష్ఠమైన పుగాకునుండి తయారుచేయబడినవి.

3 అణాలకు 10

PASSING SHOW

P.S. 94

జీవితమాధుర్యాన్ని అనుభవించండి!



యువకుడా! ఉత్సాహివి కమ్ము వృద్ధునివలె విచారించెదవేల? జీవిత మాధుర్యాన్ని అనుభవించుటకుప్రసిద్ధ సెక్సాలజిస్టు డా॥నారును సంప్రదించుము. రహస్యవ్యాధులు మూలవ్యాధి, వీటితో యిక బాధపడవద్దు.

డాక్టరునారు, సెక్సాలజిస్టు, నారూ హాస్పిటలు, 24, బ్రాడ్వే, మదరాసు. జవాబుకొరకు తపాలబిళ్ళలు పంపవలయును. సంప్రదించు కాలము. 8 మొదలు 12 వరకు, సాయంత్రము 4 మొదలు 8 వరకు. ఆదివారము 8 మొదలు 12 వరకు. సాయంత్రము మూసివేయబడును.

ఉత్తరప్రత్యుత్తరాలు రహస్యముగా నుంచబడును.

సిండియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్, విశాఖపట్నం.

నోటీసు

ఇంతకు పూర్వము ప్రకటింపబడినట్లు 1946 ఆగస్టు 16-వ తేదీన గాకుండా, ఆగస్టు 25-వ తేదీ ప్రాంతాల, విశాఖపట్టణము నుండి రంగూనుకు, మెసర్సు సిండియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్ వారి "యస్. యస్. జలగోపాల్" బయలుదేరును.

రంగూనుకు ప్రయాణము చేయదలచినవారు, ఐడెంటిటీ సర్టిఫికెట్లతో గాని, లేక బర్మా ప్రభుత్వము నుండిగాని, భారత ప్రభుత్వము నుండిగాని పొందబడిన అనుమతి పత్రములతో గాని తమ ప్యాసేజీలను బుకింగు చేసికొనవలసినదిగా కోరబడుచున్నారు. పైన పేర్కొనబడిన పత్రములు లేనిచో ప్యాసేజీలు బుకింగు చేయబడవు.

బర్మాలో స్వంతభూమి లేదా యిళ్ల ఆస్తి వున్నట్టిగాని, నివాసమునకు, భోజనమునకు స్వంత యేర్పాట్లు చేసికొను వ్యాపారస్థులుగా నున్నట్టి గాని యెవాక్యూయీలు మాత్రమే ఇపుడు రంగూను వెళ్లుట మంచిది.

గ్రామములనుండి వచ్చే ప్రయాణీకులు, యిచ్చట అన్నము వండుకొన దలచినట్లయితే, వారి గ్రామ మునసబు నుండి పొందబడిన అనుమతి పత్రముల ద్వారా, 3 రోజులకు రేషనులు వారితో తెచ్చుకొనవచ్చును.

ప్యాసేజీ చార్జీలు

	భోజనంతో.	భోజనం లేకుండా
1 వ తరగతి	రు. 188/-	రు. 160/-
2 వ తరగతి	రు. 126/-	రు. 112/-
డెక్ తరగతి	—	రు. 28/-

మహామ్బ్స్ పిల్సు

అసలైన దాంపత్యసౌఖ్యమునకు

"హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ వయసులవైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్బ్స్ పిల్సు" అనగా – పేరొందిన డాక్టరు మహామ్బ్స్ వైట్ పిల్సు – ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిందు యౌవనపు దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్ద కెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, సైనాబజారురోడ్డు, మద్రాసు.